


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 284 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 20 ఫిబ్రవరి 2026 | వెల : 4/-


# అవినీతి మంత్రుల చిట్టా తమ వద్ద ఉంది

- మంత్రుల అవినీతి, వారికి చెంచాగిరి చేస్తున్న ఐఏఎస్ అధికారుల జాబితా మా వద్ద ఉంది
- ఢిల్లీ పెద్దలకు మూటలు పంపించడానికే కాంగ్రెస్ అధికారంలో ఉందని విమర్శ
- 2029 నాటికి దేశంలో ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండదని జోస్యం



హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్ మంత్రుల అవినీతి చిట్టా తమ వద్ద ఉందని, ఇంకా బయటకు తీస్తున్నామని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మంత్రులు చేస్తున్న అవినీతి ఆధారాలను సేకరిస్తున్నామని, ఈ మంత్రులకు కొందరు ఐఏఎస్ అధికారులు చెంచాగిరి చేస్తున్నారని ఆరోపించారు. మంత్రులకు చెంచాగిరి చేస్తున్న అధికారులు వాళ్లు - మిగతా3లో




## బ్లాక్ బాక్స్ కాదు గ్లాస్ బాక్స్ విధానం కావాలి

- ఏఐ వినియోగానికి మోదీ 3సూచనలు
- ఏఐ నైతిక వినియోగానికి సమగ్ర రోడ్ మ్యాప్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందన్న మోదీ
- మానవ విలువలు, సరైన మార్గదర్శకత్వం లేకుండా సాంకేతికతను ఉపయోగిస్తే అది స్వీయ విధ్వంసకరంగా మారవచ్చు
- డేటా సార్వభౌమత్వాన్ని గౌరవించడం సహా పారదర్శక భద్రతా నియమాలను రూపొందించాలి

## ఈసారి రసవత్తరంగా

# బడ్జెట్ సమావేశాలు

- ఈ నెల 26 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు – 28న బడ్జెట్!
- ఈ నెల 23న కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం
- ఈనెల 26 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉండే అవకాశం
- 10-15 రోజులు బడ్జెట్ సమావేశాలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం



హైదరాబాద్

ఈ నెల 26 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాల విశ్వసనీయ సమాచారం. దానిపై ఈనెల 23న జరగబోయే కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 28న అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశాలు దాదాపు 10 నుంచి 15 రోజులు నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈసారి బడ్జెట్ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయం మరింత ఆసక్తిగా ఉండనుంది. ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని చూస్తున్నాయి. 6 గ్యారెంటీల అమలు 13 అంశాల హామీలపై తదితర రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి ప్రాజెక్టులు, యూరియా కొరత, ఉద్యోగ నియామకాలు, హిల్ట్ పాలసీ వంటి సమస్యలపై - మిగతా3లో



## 'ఏఐ రంగంలో భారత్ కీలక పాత్ర'

- సమ్మిట్‌లో యూఎన్ చీఫ్, టెక్ దిగ్గజాల ప్రసంగం
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో పాల్గొన్న యూఎన్ చీఫ్ గుటెర్రెస్, టెక్ దిగ్గజాలు
- ఈ క్రమంలో ఏఐ రంగంలో భారత్ పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు




## ఎస్ఐఆర్‌కు సన్నాహాకాలు వీలైనంత త్వరగా పూర్తి చేయాలి

- 22రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈసీ సూచన
- బిహార్‌లో పూర్తైన ఎస్ఐఆర్ ప్రక్రియ
- మరో 9 రాష్ట్రాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్

## ఉచిత ప్రయాణం కోసం త్వరలో మహిళలకు

# స్మార్ట్‌కార్డులు

- తెలంగాణలో ఉచిత బస్సు ప్రయాణం
- అప్పటి నుంచి ఆధార్ అవసరం లేదిక
- 5 లక్షల మందితో పైలట్ ప్రాజెక్ట్!
- తొలుత జిల్లాకో మండలంలో అమలు
- 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో ఆర్టీసీకి నిధులు కేటాయింపు చేస్తున్నట్లు ప్రతిపాదనలు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం సౌకర్యాన్ని కల్పిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి త్వరలో స్మార్ట్‌కార్డులను సిద్ధం చేయాలని ఆర్టీసీని ప్రభుత్వం ఆదేశించింది. ఈ కార్డులను జూన్ 2వ తేదీన జారీ చేయాలని పనులు వేగం చేస్తున్నారు. మహిళలకు స్మార్ట్ కార్డులు ఇవ్వాలని సర్కార్ సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు పేర్కొంది. దీని గురించి మాట్లాడటానికి బుధవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ నాగిరెడ్డితో పాటు పలువురు అధికారులు హాజయర్యారు. తాజాగా 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో ఆర్టీసీకి నిధులను కేటాయింపు చేస్తున్నట్లు ప్రతిపాదనల్ని ఎండీ నాగిరెడ్డి భట్టి విక్రమార్కకు తెలిపారు. ఈ నేపథ్యంలో మహాలక్ష్మి ఫ్రీ బస్సు ప్రయాణానికి సంబంధించి మహిళలకు వీలైనంత తొందరగా స్మార్ట్ కార్డులను అందించాలని భట్టి ఆదేశించినట్లు తెలిసింది. ఈ ఆదేశాలపైనే ఎండీ మూడు రకాల స్మార్ట్‌కార్డుల్ని డిప్యూటీ సీఎం భట్టి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్?లకు తెలియజేశారు. - మిగతా3లో



## తెలంగాణలో అమెరికా టెక్ దిగ్గజాలతో కలిసి పీపీపీని ప్రోత్సహిస్తున్నాం

- ఏఐ ఇంపాక్ట్ సదస్సులో పాల్గొన్న శ్రీధర్ బాబు
- అమెరికా, ఇండియా వాణిజ్య మండలి ప్రతినిధులతో చర్చలు
- పెట్టుబడిదారులకు ఐటీ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయన్న మంత్రి

హైదరాబాద్

అమెరికా టెక్ దిగ్గజాలతో కలిసి తెలంగాణలో పీపీపీని ప్రోత్సహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్' సదస్సులో ఆయన పాల్గొన్నారు. అమెరికా, ఇండియా వాణిజ్య మండలి ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కృత్రిమ మేధ (ఏఐ) ఆవిష్కరణలకు తెలంగాణ వేదికగా ఉందని మంత్రి అన్నారు. పెట్టుబడిదారులకు ఐటీ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తెలంగాణలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో తమ ప్రభుత్వ స్థిరమైన విధానాల కారణంగా ఏఐ పరిశోధనలకు రాష్ట్రం వేదికగా మారింది. ప్రజాసేవల్లోనూ ఏఐ ద్వారా వేగంగా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.



## ఉచిత పథకాల వల్ల రాష్ట్రాల అభివృద్ధికి విఘాతం

- ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- ఉపాధి అవకాశాల సృష్టిపై దృష్టి పెట్టాలని సూచన



## ఏఐను చూసి కొందరు భయపడుతున్నారు

- మేం అందులోనే భారత్ భవిష్యత్తును చూస్తున్నాం
- ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ప్రధాని మోదీ కీలకోపన్యాసం
- ఏఐ సదస్సును చూసి గ్లోబల్ సౌత్ గర్విస్తోందని వెల్లడి

# బ్లాక్ బాక్స్ కాదు గ్లాస్ బాక్స్ విధానం కావాలి

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లో అనైతిక ప్రవర్తనకు అవకాశం అపరిమితంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అందుకోసమే ఏఐ వినియోగానికి సమగ్ర రోడ్ మ్యాప్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందని మోదీ అభిప్రాయపడ్డారు. మానవ విలువలు, సరైన మార్గదర్శకత్వం లేకుండా సాంకేతికతను ఉపయోగిస్తే అది స్వీయ విధ్వంసకరంగా మారవచ్చని హెచ్చరించారు. అందుకే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు తప్పనిసరిగా మానవ విలువలు, స్పష్టమైన దిశ ఉండాలని చెప్పారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026లో భాగంగా నిర్వహించిన లీడర్స్ ప్లీనరీలో ప్రధాని మోదీ ప్రసంగించారు. డేటా సార్వభౌమత్వాన్ని గౌరవించడం సహా పారదర్శక భద్రతా నియమాలను రూపొందించాలని సూచించారు. "భారత్ బుద్ధుడు జన్మించిన దేశం. సరైన ఉద్దేశం ఉంటేనే సరైన నిర్ణయాలు ఉంటాయని బుద్ధుడు చెప్పారు. అందుకోసమే అందరూ కలిసి ఏఐని సరిగ్గా వినియోగించుకునేందుకు సమగ్రమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించాల్సిన అవసరం ఉంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను అనైతిక పద్ధతిలో వాడుకునేందుకు అపరిమిత అవకాశాలు ఉన్నాయి. వీటన్నింటిని అరికట్టేలా ఏఐ కంపెనీలు చర్యలు తీసుకోవాలి. మనకు బ్లాక్ బాక్స్‌కు బదులుగా గ్లాస్ బాక్స్ విధానం అవసరం. అందులో భద్రతా నియమాలను ధ్రువీకరించవచ్చు. జవాబుదారీతనం మరింత స్పష్టంగా మారుతుంది. వ్యాపారంలో నైతిక ప్రవర్తన కూడా మెరుగుపడుతుంది. మనం ూ×కి ఆకాశమే హద్దుగా ఎదిగే ఆకాశాన్ని ఇవ్వాలి, కానీ అదే సమయంలో మన చేతుల్లోనే పగ్గాలు ఉంచుకోవాలి. కృత్రిమ మేధస్సు అనేది ఒక




పరివర్తనాత్మక శక్తి. దీనికి సరైన దిశానిర్దేశం లేకపోతే, అది ఒక పెను వినాశకారిగా మారుతుంది. అదే దానికి సరైన దిశ దొరికితే, అద్భుతమైన పరిష్కారంగా మారుతుంది. ఏఐని యంత్ర-కేంద్రక విధానం నుంచి మానవ-కేంద్రక విధానంగా ఎలా మార్చాలి, దానిని సున్నితంగా, బాధ్యతాయుతంగా ఎలా తీర్చిదిద్దాలి అనేదే ఈ గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ప్రాథమిక లక్ష్యం."

దిల్లీలోని భారత్ మండపంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గూగుల్, ఓపెన్ఏఐ, ఆంత్రోపిక్ సీఈవోలు సుందర్ పిచాయ్, సామ్ ఆల్ట్‌మన్, డారియో అమోడీ సహా పలువురు ప్రపంచ టెక్ దిగ్గజాలతో మోదీ గ్రూప్ ఫోటో దిగారు. ఈ సదస్సుకు ఐరాస చీఫ్ అంటోనియో గుటెరెస్, ఫ్రాన్స్, బ్రెజిల్, శ్రీలంక అధ్యక్షులు ఎమ్మాన్యుయేల్ మేక్రాన్, లులా డాసిల్వా, అనుర కుమార దిసానాయకే సహా భూటాన్, ఫిన్లాండ్, మారిషస్, క్రొయేషియా, సీషెల్స్, సెర్బియా, ఎస్టోనియా దేశాల అధినేతలు హాజరయ్యారు.

**మానవ్ విజన్ ఉండాలని చెప్పిన ప్రధాని మోదీ**

అంతకుముందు కృత్రిమ మేధ వినియోగంలో 'మానవ్ (హీూచీూఎ) విజన్' ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్‌ను కూడా ఆయన వివరించారు.

మోరల్ అండ్ ఎథికల్ సిస్టమ్: నైతిక విలువలు, బాధ్యతలను పరిగణనలోకి తీసుకుని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్? వ్యవస్థలకు మార్గనిర్దేశం చేయాలి.

అకౌంటబుల్: పారదర్శక నిబంధనలు రూపొందించి, జవాబుదారీతనంతో ఏఐ వ్యవస్థలు పనిచేసేలా చూడాలి.

నేషనల్ సావర్నిటీ: ఒక దేశంలో సృష్టించిన డేటా ఆ దేశానికే చెందాలి. ఆ దేశ పరిధిలోనే ఉండేలా చూడాలి.

యాక్సెసిబుల్ అండ్ ఇంక్లూజివ్: ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్? వ్యవస్థలు గుత్తాధిపత్యంతో పని చేయకుండా అన్నివర్గాల వారికీ అందుబాటులోకి రావాలి.

వేలిడ్ అండ్ లెజిటిమేట్: ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్? చట్టబద్ధంగా, విశ్వసనీయమైనదిగా పనిచేయాలి. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి.

**ప్రధాని మోదీ ప్రశంసలు**

ఈ క్రమంలోనే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సామర్థ్యాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. అనేక గడ్డు పరిస్థితులను దాటుకుని భారత్? ఇప్పుడు సులభంగా లావాదేవీలు నిర్వహిస్తుందని గుర్తుచేశారు. డిజిటల్? అంతరాన్ని తగ్గించడంలో? యూపీఐ కీలక పాత్ర పోషించిందని చెప్పారు.

# ఉచిత పథకాల వల్ల రాష్ట్రాల అభివృద్ధికి విఘాతం

దేశంలో పెరుగుతున్న ఉచిత పథకాల సంస్కృతిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దేశ ఆర్థికాభివృద్ధిని దెబ్బతీసే విధంగా ఉచితాల పంపిణీ చేయడం సమంజసం కాదని వ్యాఖ్యనించింది. రాష్ట్రాలు ఉచితాలకంటే ఉపాధి అవకాశాల సృష్టిపై దృష్టి పెట్టాలని సూచించింది. రాష్ట్రాలు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పనిచేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. అన్నీ ఉచితంగా పంచుకుంటూపోతే అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్క పైసా మిగలదని పేర్కొంది. ఇది ఒక్క తమిళనాడు సమస్యే కాదని, అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని తెలిపింది. ఉచిత ఆహారం, సైకిళ్లు, విద్యుత్‌కు బదులు ఉపాధి సృష్టి కోసం కృషి చేయాలని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు సూచించింది. తమిళనాడు ఎన్నికల వేళ డీఎంకే ఉచిత విద్యుత్ ప్రతిపాదనపై దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. ఎలక్ట్రిసిటీ అమెండ్‌మెంట్ రూల్స్-2024లోని రూల్ 23ను సవాలు చేస్తూ తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను గురువారం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ బాగ్చీ, జస్టిస్ విపుల్ పంచోలితో కూడిన ధర్మాసనం విచారించింది. తమిళనాడు ప్రభుత్వ తరఫున సీనియర్ అడ్వకేట్ గోపాల్ సుబ్రమణియం వాదనలు వినిపించారు. బిల్లు చెల్లించలేని పేదలకు సహాయం చేయడం అర్థవంతమైన చర్య అని, కానీ, కానీ ఆర్థిక స్థోమత ఉన్నవారికీ, లేనివారికీ తేడా లేకుండా ఉచితాలు ఇవ్వడం సరైందా? అంటూ సీజేఐ ప్రశ్నించారు. ఈ మేరకు తమిళనాడు విద్యుత్? సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ



చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉండి కూడా డబ్బు పంపిణీ చేయడంపై సీజేఐ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిధులను సాగునీరు, విద్యుత్ వంటి దీర్ఘకాలిక అభివృద్ధి పనులకు ఎందుకు కేటాయించకూడదని అడిగారు. డైరెక్ట్ క్యాష్ ట్రాన్స్‌ఫర్ (నగదు బదిలీ) విధానాలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ప్రజలు గౌరవంగా బతకడానికి మీరు ఉపాధి మార్గాలను సృష్టించాలి. ఉదయం లేచినప్పటి నుంచి ఉచిత ఆహారం, గ్యాస్, విద్యుత్ ఇస్తూ నేరుగా ఖాతాల్లోకి నగదు జమ చేస్తుంటే, ప్రజలు ఎందుకు పని చేస్తారు? ప్రతిదీ ఉచితంగా దొరుకుతున్నప్పుడు వారు ఏం పని చేస్తారు. మనం చేస్తున్నది దేశ నిర్మాణమేనా?' అని సీజేఐ ప్రశ్నించారు.

"మేము కేవలం తమిళనాడు గురించి మాత్రమే మాట్లాడటం లేదు. ఇది దేశం మొత్తానికి సంబంధించిన విషయం. మనం ఎలాంటి సంస్కృతిని ప్రోత్సహిస్తున్నాం. విద్యుత్ బిల్లులు చెల్లించగలిగే వారు, అట్టడుగు వర్గాల మధ్య వ్యత్యాసం ఏది? ఒక సంక్షేమ ప్రభుత్వంగా అట్టడుగు వర్గాలకు ఉపశమనం కలిగించాలనుకోవడం మంచిదే. కానీ, చెల్లించే స్థోమత ఉన్నవారిని, లేనివారిని మధ్య ఎటువంటి వ్యత్యాసం చూపకుండా పంపిణీ చేయడం సంతృప్తిపర్చే విధానం కాదా?. దేశవ్యాప్తంగా ఇలా జరుగుతుండటం చూస్తుంటే, మాకు కూడా కొన్నిసార్లు బాధేస్తుంది" – సీజేఐ

**లాభాపేక్ష వద్దు- స్థోమత ఉన్న వారి నుంచి వసూలు చేయండి**

దేశంలోని చాలా రాష్ట్రాలు ఇప్పటికే రెవెన్యూ లోటుతో ఉన్నాయని, అలాంటి పరిస్థితుల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలను పక్కనబెట్టి ఉచితాల పంపిణీ చేయడం ఆర్థిక వ్యవస్థకు భారం అవుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఆదాయ మిగులు రాష్ట్రం అయినప్పటికీ, ఆ మొత్తాన్ని రోడ్లు, ఆసుపత్రులు,పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన బాధ్యత మీకు లేదా? అని తమిళనాడు ప్రభుత్వాన్ని సీజేఐ ప్రశ్నించారు. పిల్లలకు విద్య అందించడం, మెడికల్ కాలేజీల్లో సీట్లు సాధించిన పేద విద్యార్థులకు సహాయం చేయడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని, అయితే సంపన్నులకు కూడా ఉచితాలు అందడంపై సీజేఐ ప్రశ్నలు కురిపించారు. ఇలాంటి విధానపరమైన అంశాలను రాష్ట్రాలు పునఃసమీక్షించాల్సిన సమయం ఆసన్నం కాలేదా? అని అడిగారు. సేవలు పొందే వ్యక్తి తప్పనిసరిగా చెల్లింపులు చేయాలనేది ప్రాథమిక సూత్రమని సీజేఐ పేర్కొన్నారు. రాష్ట్రాలు లాభాపేక్షతో ఉండాలని తాము చెప్పడం లేదని, కనీసం స్థోమత ఉన్న వారి నుంచి ఖర్చులనైనా వసూలు చేయాలని సూచించారు.

# 'ఏఐ రంగంలో భారత్ కీలక పాత్ర'

దిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యూఎన్ చీఫ్ ఆంటోనియో గుటెరస్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తదితర టెక్ దిగ్గజాలు కీలక ప్రసంగం చేశారు. ఏఐ రంగంలో భారత్ పాత్ర గురించి వ్యాఖ్యానించారు. భారత్‌లో తమ సంస్థ 15 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతోందని, అందులో భాగంగా పూర్తి స్థాయి ఏఐ హబ్‌ను ఏర్పాటు చేస్తోందని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ స్పష్టం చేశారు. అలాగే దేశంలోని ప్రతి పౌరుడికి ఏఐ టూల్స్ చేరేలా చేయడమే తమ లక్ష్యమని టీసీఎస్ ఛైర్మన్ చంద్రశేఖరన్ ప్రకటించారు.

**ఏఐ భవిష్యత్‌ను కొందరు నిర్ణయించలేరు: యూఎన్ చీఫ్**

ఈ సదస్సుకు తనను ఆహ్వానించిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్. ఈ క్రమంలో గ్లోబల్ సౌత్‌లో మొదటి ఏఐ సమ్మిట్‌ను నిర్వహిస్తున్న భారత్‌కు అభినందనలు తెలియజేశారు. భారత్‌లో జరిగే ఈ ఏఐ సమ్మిట్‌కు ప్రత్యేక అర్థం ఉందని చెప్పారు. ఏఐ భవిష్యత్తును కొన్ని దేశాలు లేదా కొంత మంది బిలియనీర్లు నిర్ణయించలేరని స్పష్టం చేశారు. నిజమైన ఇంపాక్ట్ అంటే జీవితాలను మెరుగుపరిచి, భూమిని రక్షించే సాంకేతికత అని అభిప్రాయపడ్డారు.

**దేశంలో మార్పుల వేగాన్ని చూసి ఆశ్చర్యపోతున్నా : సుందర్ పిచాయ్**

తాను భారత్‌ను సందర్శించిన ప్రతిసారీ దేశంలో మార్పుల వేగాన్ని చూసి ఆశ్చర్యపోతున్నానని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ స్పష్టం చేశారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు చెన్నై నుంచి ఐఐటీ ఖరగ్‌పూర్‌కు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో విశాఖ మీదుగా వెళ్లేవాడిని తెలిపారు. ఇప్పుడు తీరప్రాంత నగరమైన అదే విశాఖపట్నంలో గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. ఈ హబ్ గిగా వాట్ స్కేల్ కంప్యూటర్, కొత్త అంతర్జాతీయ సబ్‌సీ కేబుల్ గేట్‌వేను కలిగి ఉంటుందని అన్నారు. దీని వల్ల యువతకు ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే భారత ప్రజలకు అత్యాధునిక ఏఐ అందుబాటులోకి వస్తుందని చెప్పారు.



**ప్రతి పౌరుడికి ఏఐని అందించడమే లక్ష్యం : టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్**

ప్రజలపై ఏఐ చాలా బలమైన ప్రభావాన్ని చూపుతుందని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ అభిప్రాయపడ్డారు. సమాజంపై తీవ్ర ప్రభావం చూపే తదుపరి ప్రధాన మౌలిక సదుపాయం ఏఐయేనని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి పౌరుడికి ఏఐ టూల్స్ అందేలా చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలకు భారత్ సాక్షిగా నిలుస్తోందన్నారు.

**'ప్రపంచంలో సగం డిజిటల్ లావాదేవీలు భారత్‌లోనే'**

అలాగే 140 కోట్ల మంది ప్రజలతో అతిపెద్ద డిజిటల్ ఐడెంటిటీ వ్యవస్థను భారత్ కలిగి ఉందని ఎన్ చంద్రశేఖరన్ స్పష్టం చేశారు. ప్రపంచంలో జరిగే వాటిలో భారత్ నుంచే సగం డిజిటల్ లావాదేవీలు ఉన్నాయని అన్నారు. భారత్‌ను ఏఐ కేంద్రంగా ప్రధాని మోదీ తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. సెమీకాన్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా సాంకేతికత అభివృద్ధి జరుగుతోందని వెల్లడించారు. ఏఐ నైపుణ్య శిక్షణలో భారత్ పురోభివృద్ధి సాధిస్తోందని చెప్పారు.

**118 దేశాలు హాజరు**

గ్లోబల్ సౌత్‌లో మొదటిసారి జరుగుతున్న ఏఐ సమ్మిట్‌లో 118 దేశాలు పాల్గొన్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద ఏఐ సదస్సు ఇదేనని పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌ను విజయవంతం చేసిన దేశాధినేతలు, నాయకులు, టెక్ నిపుణులకు ధన్యవాదాలు వెల్లడించారు. సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకురావడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ దృష్టి సారించారని చెప్పారు.

**ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయి : ఆంత్రోపిక్ సీఈఓ**

ఏఐ రంగంలో భారత్ కీలక పాత్ర పోషించనుందని ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ అభిప్రాయపడ్డారు. గత రెండున్నరేళ్లలో ఏఐ రంగంలో భారత్ మంచి పురోగతి సాధించిందని పేర్కొన్నారు. అందుకే ఇటీవల వారంలో బెంగళూరులో తాము ఒక కార్యాలయాన్ని ప్రారంభించామని గుర్తు చేసుకున్నారు. అలాగే ఆంత్రోపిక్ ఇండియా కార్యాలయానికి భారత్‌తో సుదీర్ఘ వ్యాపార అనుభవం ఉన్న ఇరినా ఘోస్‌ను ఎండీగా నియమించామని తెలిపారు. ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయని హెచ్చరించారు. ఆ సవాళ్లను పరిష్కరించడంలో భారత్ కీలక పాత్ర పోషించనుందని స్పష్టం చేశారు.

కాగా, దిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ సైతం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశంలోని యువత ఆసక్తి చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ..



**మంచిర్యాల,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన జిల్లా క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుమార్ దీపక్ క్యాలెండర్‌ను విడుదల చేసి,సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.జిల్లా స్థాయి కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గీట్ల సుమీత్ మాట్లాడుతూ...నాల్గవ తరగతి ఉద్యోగుల హక్కుల పరిరక్షణ,సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఉద్యోగుల ఐక్యతే సంఘానికి బలమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కోశాధికారి గోవర్ధన్, శ్రీనివాస్,అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీలత, ఉపాధ్యక్షురాలు మరియు మహిళ జిల్లా అధ్యక్షురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు. వారు సంఘం భవిష్యత్ కార్యాచరణపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.కార్యక్రమం అనంతరం సంఘ సభ్యులు జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో ఉద్యోగుల సంక్షేమం కోసం కలెక్టర్ అందిస్తున్న సహకారం అభినందనీ యమని సంఘ నాయకులు పేర్కొన్నారు

## శ్రీవైష్ణవి కాలేజీ యజమాన్యం వీధింపుల వల్లనే.. కాలేజీ బిల్డింగ్‌పై నుంచి దూకి ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య.?






**రాజేంద్రనగర్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** కాలేజీ యజమాన్యం వేధింపుల వలన కాలేజీ బిల్డింగ్ మూడో ఫ్లోర్ నుంచి దూకి ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడింది.ఈ విషాదకార ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లోని భవానికాలనీ శ్రీవైష్ణవి కళాశాలలో గురువారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే..భవానికాలనీలోని శ్రీవైష్ణవి మహిళా జూనియర్ కళాశాలలో శివరాంపల్లి ఎన్పీఏ కాలనీకి చెందిన ఓవిద్యార్థిని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపిసి సెకండ్ ఇయర్ చదువుతుంది.గురువారం కళాశాల భవనం మూడో అంతస్తు పైనుండి కిందకు దూకింది. తోటి విద్యార్థులు అరుపులతో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయుడు విద్యార్థి కింద పడకుండా చేతులతో పట్టుకునే ప్రయత్నం చేశారు.విద్యార్థిని శ్రీనివాస్ గౌడ్ చేతులపై నుండి కింద పడడంతో తీవ్రంగా గాయపడింది.తోటి విద్యార్థులు,అధ్యాపకులు వెంటనే స్పందించి చికిత్స కోసం ఓప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందింది. విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కాలేజీ యజమాన్యం వేధింపుల వల్లనే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎస్ఐఆర్‌కు సన్నాహాకాలు వీలైనంత త్వరగా పూర్తి చేయాలి'

ఓటరు జాబితాకు సంబంధించి దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) నిర్వహించనున్నట్లు ప్రకటించిన ఎన్నికల కమిషన్ ఆ దిశగా చర్యలను ముమ్మరం చేసింది. ఎస్ఐఆర్‌కు సంబంధించి సన్నాహాక పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈసీ సూచించింది. ఏప్రిల్ నుంచి ఎస్ఐఆర్ మొదలయ్యే అవకాశం ఉంది. 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ పూర్తయితే దేశమంతా ఆ ప్రక్రియ సంపూర్ణమవుతుంది. ఎస్ఐఆర్ ప్రక్రియ బిహార్‌లో పూర్తి కాగా మరో 9 రాష్ట్రాల్లో కొనసాగుతోంది. అసోంలో ఎస్ఐఆర్ స్థానంలో నిర్వహించిన ఎస్ఆర్ ఈనెల 10న పూర్తయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది.

## ముందస్తు అనుమతి తీసుకోకుండా దేశం విడిచి వెళ్లను సుప్రీంకోర్టుకు అనిల్ అంబానీ

ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లనని, రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీ సుప్రీంకోర్టు తెలియజేశారు. అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్ ప్రమేయం ఉందని ఆరోపణలున్న రూ.40,000 కోట్ల బ్యాంకింగ్, కార్పొరేట్ మోసంపై ఏజెన్సీల దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. చట్టం నుంచి తప్పించుకునే ఉద్దేశం తనకు లేదని, తాను అలాంటి వ్యక్తిని కాదని అనిల్? అంబానీ పేర్కొన్నారు.


"2025 జులై నుంచి ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు జరుగుతోంది. అయితే, అప్పటినుంచి నేను దేశం విడిచి వెళ్లలేదు. ప్రస్తుతం దేశం విడిచి వెళ్లే ఉద్దేశం లేదు. ఒకవేళ భవిష్యత్తులో వెళ్లాల్సివస్తే, కోర్టు నుంచి ముందస్తు అనుమతి పొందుతాను. దర్యాప్తు బృందాలకు నేను అత్యంత నిజాయతీతో పూర్తిగా సహకరిస్తున్నాను. అలాగే కొనసాగిస్తాను." అని అనిల్ అంబానీ పేర్కొన్నారు.

**'దర్యాప్తునకు నేను పూర్తిగా సహకరిస్తా'**

అయితే, అనిల్ అంబానీ విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని, ఈ కేసుల్లో సత్వర, నిష్పాక్షిక దర్యాప్తు చేపట్టాలని కోరుతూ మాజీ అధికారి ఈఏఎస్ శర్మ దాఖలు చేసిన పిల్‌కు ప్రతిస్పందనగా అనిల్ అంబానీ అఫిడవిట్ దాఖలు చేశారు. తన ప్రవర్తన పారదర్శకంగా, సహకారంగా ఉందని నిరూపించడానికి ఈ అఫిడవిట్ దాఖలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాగా, అనిల్ అంబానీ చివరగా 2025 ఆగస్టులో ఒకసారి ఈడీ ముందు హాజరయ్యారు. ఇదిలా ఉండగా, ఈ కేసు దర్యాప్తులో జరుగుతున్న జాప్యంపై ఈ నెల 4న న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కేసులో న్యాయమైన, సత్వర నిష్పాక్షికమైన దర్యాప్తు చేయాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సీబీఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)లను ఆదేశించింది.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన ఆవుల రాజిరెడ్డి







**- నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఆదర్శం ఆవుల రాజిరెడ్డి....**

**కొల్చారం,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** కొల్చారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో పూర్తి అయిన ఇందిరమ్మ ఇల్లును టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటి యజమాని లత సంతోష్ యాదవులు ఆవుల రాజిరెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్,చిన్న గణపురం సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,అంసాన్ పల్లి మాజీ సర్పంచ్ మన్నే శ్రీనివాస్,నాయిని జలాల్ పుర్ సర్పంచ్ దేవి సింగ్, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండా కృష్ణ,కిష్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్,నవీన్ మలికేశేకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ వెంకట్,వెంకటేష్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళారి దుర్గేష్,కోట శ్రావణ్,చిన్న రాయన్న,వెంకట్ నర్సింలు,చిలుక ప్రభాకర్,నాగం రమేష్,కొంగోడు లక్ష్మయ్య,పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



**జల్ పల్లి,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా చిన్నారులకు స్వీట్స్,బిస్కెట్లు పంచిన సామాజిక సంఘకర్త ఘనాటే రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హిందూ ధర్మం కోసం పోరాడిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు

## ధర్మ రక్షణ కోసం శివాజీ చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శం

**వెల్దుర్తి సర్పంచ్ దండెం ఆదర్శ్**

**వెల్దుర్తి,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** ధర్మరక్షణ కోసం చత్రపతి శివాజీ చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని వెల్దుర్తి సర్పంచ్ దండెం ఆదర్శ్ అన్నారు, బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన పురస్కరించుకొని మండల కేంద్రమైన వెల్దుర్తిలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆదర్శ్,ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ ల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నేటితరం యువత చత్రపతి శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో నడుచుకుంటూ ఆయన ఆశయ



సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బలరాం రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు శాకారం శ్రీనివాస్ గౌడ్,వెల్దుర్తి మాజీ ఉప సర్పంచ్ కర్రే వెంకటేశం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దామరగిద్దలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**దామరగిద్ద,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** దామరగిద్ద మండల మద్దెలబిడ్ గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలలో కాంగ్రెస్,బిజెపి నాయకులు పాల్గొన్నారు. మద్దెలబిడ్ గ్రామ పరిధిలో చత్రపతి శివాజీ జయంతి మహారాజ్ ఉత్సాహలో ముఖ్య అతిథులు వివేకానంద కమిటీ అధ్యక్షులు అంజి శివాజీ జయంతి సందర్బంగా వారికీ పూలమాలతో సత్కరించి ఘననివాళులు అర్పించారు. భారతదేశం గర్వించదగ్గ వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ 1630 ఫిబ్రవరి 19 తారీకున వైశాల మాసం శుక్లపాక్ష తదీనాడు పూణే జిల్లాలోని జొన్నారు పట్టణం దగ్గర శివనేరు కొట్టాలో సాహజీ,జిజీ బాయి పుణ్య దంపతులకు



జన్మించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు డాక్టర్ రఘు,గొర్రె నిగప్ప,మహిపాల్ గొర్రె మొగులప్ప దాసరి నరేష్,కుర్వ బాలప్ప పాలమూరు నర్సిములు సాయిరెడ్డి సురేష్ కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా అత్తాపూర్ లోని శివాజీ మహారాజ్ కి శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మల్లిక్ చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయనతోపాటు బండి దినేష్,సాయి కిరణ్,సుజీత్ ముధిరాజ్,శివ తదితరులు హాజరయ్యారు

## కన్నుల పండువగా భజన్ సంధ్య

**హైదరాబాద్ :** అగ్రవంశీ "శ్యామ్ ఫాల్గున మహోత్సవం 2026"ను విజయవంతంగా నిర్వహించింది. శాఖ సభ్యులందరూ ఉత్సాహం, శక్తి మరియు భక్తి భావంతో పాల్గొని కార్యక్రమాన్ని భవ్యంగా విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. కార్యక్రమం శ్రీ శ్యామ్ బాబా మహారాజా శ్రీ అగ్రసేన్ జీ వారి పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. అనంతరం నిశాన్ యాత్ర, భక్తి భజనల కార్యక్రమం జరిగింది. ప్రధాన గాయకులు శ్రీ పంకజ్ ఓఝా శ్రీ సందీప్ చండక్. కార్యక్రమం చివరలో శ్యామ్ బాబాకు భోగం సమర్పించి ఆర్తితో ముగిసింది. ఈ కార్యక్రమం "హమ్ దో శ్యామ్ ప్రేమీ గ్రూప్, గ్రేటర్ హైదరాబాద్" సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన తన కార్యకర్తలతో కలిసి కార్యక్రమానికి వచ్చి కొంతసమయం భక్తి భావంలో పాల్గొన్నారు. తెలంగాణ అగర్వాల్ సమాజానికి చెందిన పలువురు ప్రముఖ పదాధికారులు, ఇతర శాఖల సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. రూపేష్ అగ్రవాల్ (ఉపాధ్యక్షుడు), వికాస్ కేశన్ (కార్యదర్శి), అగ్రవాల్ సమాజ్ సెంట్రల్ శాఖకు చెందిన వారు హాజరయ్యారు. సమాజానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు అరుణ్ దకోటియా, దిలీప్ పసారీ , ప్రమోద్ కేడియా, సురేష్ అగ్రవాల్, పహాడీ శ్యామ్ మందిర్ పూజారి కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని మరింత శోభాయమానం చేశారు. శాఖ తరఫున అతిథులందరికీ ప్రసిద్ధ వెల్‌నెస్ కోచ్ లక్ష్మణ్ శర్మ , హర్బల్ లైఫ్ వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరం కూడా నిర్వహించారు. అగ్రవంశీ సికింద్రాబాద్ శాఖ పదాధికారులు అధ్యక్షుడు దీపక్ కుమార్ అగ్రవాల్, ఉపాధ్యక్షుడు అభిషేక్ అగ్రవాల్, కార్యదర్శి అరుణ్ అగ్రవాల్, సంయుక్త కార్యదర్శి కపిల్ గర్గ్, ఖజాంచీ ఏ. అరుణ్ అగ్రవాల్, సలహాదారు అశోక్ చోకాని, కేంద్ర సమితి (కె.ఎస్.) సభ్యులు సునీల్ చోకాని, శశి సింఘల్, కార్యవర్గ సభ్యులు దినేష్ సాబల్కా, రవి గోయెంకా, రాజేంద్ర అగ్రవాల్, సీమ అగ్రవాల్, సచిన్ గోయల్, కుశల్ అగ్రవాల్, శుభ్ అగ్రవాల్, రోహిత్ చోకాని, శ్యామ్ చోకాని, అంకిత్ జాలాన్, శ్యామ్ శరణ్ చోకాని గారు ఈ భజన్ సంధ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**ఉద్యోగుల అల్టిమెటం**

**అమలాపురం :** డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల ఐక్య వేదిక (జె ఎ సి ) ఆధ్వర్యంలో అమలాపురం నియోజకవర్గం పరిధిలో ఉన్నా 18 బ్రాంచాలకు సంబందించిన ఉద్యోగులు జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి రామచంద్ర రావు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అమలాపురం జిల్లా సహకార బ్యాంకు వద్ద 3 రోజుల గా నిరధిక సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ జిల్లా అధ్యక్షుడు యర్రంశెట్టి రామచంద్రరావు మాట్లాడుతూ జీవో నెంబర్ 36 ను తక్షణమే అమలు చేయాలని, పదవి విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, 2019 ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. పోలిశెట్టి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రైతులకు సేవలు అందకపోవడానికి కారణం ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించకపోతే స్టేట్ జె. ఎ సి ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధంమంటూ హెచ్చరించారు.

## గంధం గుడాలో గంజాయి మత్తులో వీరంగం సృష్టించిన యువకులు

**గండిపేట్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** హైదర్ షాకోట్ డివిజన్ పరిధిలోని వెస్ట్ స్టాండ్ కాలనీలో బుధవారం రాత్రి గంజాయి మత్తులో 5 మంది మైనర్ యువకులు వీరంగం సృష్టించారు. గంజాయి మత్తులో డీమార్ట్ కు వచ్చే పోయే వారిపై దాడులకు తెగబడ్డారు. స్థానికులు యువకులను పట్టుకొని దేహశుద్ధి చేసి నార్సింగి పోలీసులకు అప్పజెప్పిన స్థానికులు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ...ప్రతినిత్యం డిమార్ట్ పరిసర ప్రాంతాల్లో యువకులు గంజాయి సేవిస్తూ గొడవలకు తెగబడుతున్నారు అనిఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రాంతంలో పోలీసులు నిఘా పెంచాలని కోరారు

## యూరియా బుకింగ్ యాప్ గురించి రైతులకు అవగాహన సదస్సు...

**- జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్...**



**కొల్చారం,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** కొల్చారం మండలంలోని గురువారం పోతంశెట్టిపల్లి రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ యూరియా బుకింగ్ యాప్ గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రైతులు యూరియా ఎలా బుక్ చేసుకోవాలి క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. వరిలో జింకులోపలక్షణాలు గుర్తించడం జరిగింది. దానికి సలహాలు,సూచనలు రైతుకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో హర్ష మండల అగ్రికల్చర్ ఆఫీసర్ పోతంశెట్టిపల్లి క్లస్టర్ నిరోషా,పోతంశెట్టిపల్లి గ్రామ సర్పంచ్ దయాకర్ గౌడ్,ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందజేసిన ఆవుల రాజిరెడ్డి.....



**కొల్చారం,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** కొల్చారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న మలికే సత్యనారాయణ కుటుంబాన్ని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పరామర్శించి ఓదార్చి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్,గ్రామ వార్డ్ మెంబర్లు ఎమ్మరి మల్లేశం,తోషా నవీన్,మల్కి షేకులు,మాజీ సర్పంచ్ మన్నె శ్రీనివాస్,చిన్న ఘనపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,ఉపసర్పంచ్ వెంకట నర్సింలు,చిన్న రాయన్న,ఒంగోలు లక్ష్మయ్య,కృష్ణాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్,వెంకట్ రెడ్డి,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన ముస్లిం యువకుడు




**జల్ పల్లి,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్ పరిధి శ్రీరామకాలనీలో చత్రపతి శివాజీమహారాజ్ జయంతి సందర్భంగా హిందూ సోదరులు కుల మతాలకతీతంగా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ కాలనీకి చెందిన ముస్లిం సోదరుడు జాకీర్ ఉద్దీన్ ర్యాలీ నిర్వహిస్తున్న నిర్వాహకులకు మంచినీరు, సమోసాలు అందించి మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాడు. ముస్లిం సోదరుడిని స్థానిక నాయకులు అందరూ మెచ్చుకొని అభినందించారు

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**నిజాంపేట,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** మండల వ్యాప్తంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ సమీపంలో గురువారం గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు అలాగే శ్రీనివాస వైన్స్ నిర్వాహకులు ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని చత్రపతి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజును చరిత్రలో స్ఫూర్తిదాయకంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఆయన 17 సంవత్సరాల వయస్సు లోనే భవాని మాత ఖడ్గంతో హిందుత్వం పై నీలి నీడలు కమ్మిన సమయంలో విదేశీ దురాక్రమణ దారుల నుంచి హిందుత్వాన్ని భారతదేశాన్ని రక్షించుకోవడానికి ఆయన చేసిన కృషి ఫలితం ఎంతో ఉందన్నారు.భారతదేశంలో భారతీయులంతా చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.అలాగే నస్కల్ గ్రామంలో చత్రపతి సేన యూత్ ఆధ్వర్యంలో చత్రపతి విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్ ఉప సర్పంచ్ గెరిగంటి బాబు గ్రామస్తులు కొమ్మట బాబు,లక్ష్మణ్,శివ ప్రసాద్ కిశోర్ గౌడ్,కిషన్ గౌడ్ జాల పోచయ్య పంజా బాబు,సుధాకర్,పర్శా గౌడ్ శ్రీకాంత్ శ్రీనివాస్ గౌడ్,ప్రశాంత్,రాజు,మధు తదితరులు పాల్గొన్నారు.

## చండి నూతన పాలకవర్గాన్ని సన్మానించిన హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్ గౌడ్....



**శివంపేట,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** నూతనంగా ఎన్నికైన చెంది నూతన పాలకవర్గాన్ని గురుపీఠంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ అతి చిన్న వయసులో సర్పంచ్ పదవిని పొందిన గైనబైటి ప్రవీణ్ గౌడ్ను ప్రత్యేకంగా అభినందించారు.అతి చిన్న వయసులో ప్రజలకు సేవ చేయడం ఒక గొప్ప అవకాశంగా భావించి,ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి,గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గైనబైటి ప్రవీణ్ గౌడ్ తో పాటు గ్రామ ఉపసర్పంచ్ సౌజన్య నరేష్ గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు సందిల శ్రీనివాస్ గౌడ్,అబ్దుల్ లతీఫ్,కర్రె వీరేష్,పూదరి ఆంజనేయులు నర్సింగ్,ఆంజనేయులు వెన్నెల నాగరాజు,గ్రామయువకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భీమారంలో ఘనంగా శివాజీ జయంతి శోభాయాత్ర



**చెన్నూర్,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** భీమారం మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజు జయంతి సందర్భంగా ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు.స్థానిక యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు.డీజే వాయిద్యాల నడుమ యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ కార్యక్రమాన్ని ఉత్సవ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ. హిందూ సామ్రాజ్య స్థాపనలో శివాజీ మహారాజు చేసిన త్యాగాలు, ధైర్యసాహసాలు దేశానికి ఆదర్శమని పేర్కొన్నారు.సమాజంలో ఐక్యత, ధర్మరక్షణ కోసం ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## మండల,గ్రామ ప్రజలకు అన్నదానం కార్యక్రమం చేపట్టిన గ్రామ సర్పంచ్ మారుతీ



**అందోల్,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సిరూర్ గ్రామంలో సర్పంచ్ మారుతి మండలంలోని తన అభిమానులకు రాజకీయ నాయకులకు తనను భారీ మెజార్టీ తో గెలిపించిన గ్రామ ప్రజలకు విందు అలాగే మైనార్టీ సోదరులకు పెద్దలకు ఇఫ్తారు విందు ఇచ్చారు.మైనార్టీ పెద్దలు గ్రామ సర్పంచ్ కు ఆ అల్లా ఎల్లవేళలా నిండు నూరేళ్లు చల్లగా చూడాలని దేవుణ్ణి వేడుకున్నారు.ఈ అన్నదానం కార్యక్రమంకు మండలంలోని రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా భారీగా తరలివచ్చారు.వచ్చిన ప్రతి ఒక్కరికి సర్పంచ్ మారుతీ ఉపసర్పంచ్ శివకుమార్ ముదిరాజ్ హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ యస్ పార్టీ అధ్యక్షులు అశోక్ ముదిరాజ్ మాజీ పీల్డ్ అసిస్టెంట్ అంజన్న బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్,జావీద్ యదన్న అసిఫ్,యమ్ శివ,మోహన్,గ్రామ వార్డు మెంబర్లు ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సాధన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో పోతగాని సాయికిరణ్,కీర్తి కావ్య ఆధ్వర్యంలో అన్నదాన వితరణ



**ఉప్పల్,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** హిందూ హృదయసామ్రాట్ శ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి,బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ వివాహవార్షికోత్సవం సందర్భంగా నాచారం పరిదిలోని సాధన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో పోతగాని సాయికిరణ్ గౌడ్,కీర్తి,కావ్య ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ భగవంతుని దివ్య ఆశీస్సులు కల్మషంలేని ఆ దివ్యాంగుల ఆశీస్సులు గోపాల్ గౌడ్ దంపతులకు వారి కుటుంబ సభ్యులకు ఉండాలనీ కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో చంద్రమౌళి రాజీ రెడ్డి,హన్మంత్ బిరాదర్,శ్రీధర్ రెడ్డి,గంధమల్ల గోపి సురేందర్ ఉప్పలయ్య వేణుగోపాల్,నర్సింహ గౌడ్,క్రాంతి కుమార్ సురేష్ మంజులవాణి దీపిక ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ధాంపూర్ లో మెగా హెల్త్ క్యాంప్



**చెన్నూర్,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** భీమారం మండల కేంద్రంలోని దాంపూర్ గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ చెగొండ కొమురయ్య ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. టిబి,షుగర్, బిపి,అస్తమా రోగాలకు టెస్ట్ లు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది.చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి ప్రజలు వచ్చి ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్,ఎంపీఓ సతీష్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.తర్వాత ఎంపీఓ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ నర్సరీని సందర్శించి ఈ వేసవికాలంలో చెట్లు ఇంకా మొక్కల సంరక్షణ గురించి మెలుకువలు సూచించారు.తరువాత ఇందిరమ్మ ఇళ్ళను సందర్శించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి కి తెలియజేశారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించిన నిరుడు శేఖర్ ముదిరాజ్



**గండిపేట్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ బీజేపీ నాయకులు శేఖర్ ముదిరాజ్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యావత్ ప్రపంచానికి హిందువుల సత్తా చాటిన గొప్ప వీరుడు శివాజీ మహారాజ్ అని కొనియాడారు.నేటి యువత చత్రపతి అడుగుజాడల్లో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భీమఅర్జున్ రెడ్డి, మౌనిక సుంకర,నిరుడు పవన్ సాయి సాయినాథ్ రెడ్డి,మహేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు

## చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా భారీ ర్యాలీ....




**శివంపేట,ఫిబ్రవరి19 (సూర్య రేఖ) :** శివంపేట మండల కేంద్రంలో శివాజీ జయంతి సందర్భంగా కొడకంచి శివప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొడకంచి శివప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ. చత్రపతి శివాజీ హిందూ ధర్మానికి ఒక ప్రతిక అని ఆయన మార్గంలో నడవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అరుణ్ ప్రదీప్ పవన్ కార్తీక్ నాగు రఘు,భాను ప్రశాంత్ అనువర్ధన్ రవి వంశీలతో పాటు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలుడితో సహా తల్లి అదృశ్యం




**జల్ పల్లి,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** బాలుడితో సహా తల్లి అదృశ్యమైన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.మయన్మార్ కు చెందిన మొహమ్మద్ షఫీ, సంవత్సరం క్రితం తన భార్య రషీదా ఖతూన్ (24), అతని రెండు సంవత్సరాల కుమారుడుతో కలిసి జీవనోపాధి కోసం మహేశ్వరం మండలం,సర్దార్ నగర్ గేట్ దగ్గర ఉన్న సేబోస్ ట్రాంక్విల్ ఫామ్ హౌస్ లో వాచ్ మెన్ గా పనిచేస్తున్నారు.ఈనెల 17న ఉదయం 11గంటలకు మొహమ్మద్ షఫీ రంజాన్ మాసం ప్రారంభం కావడంతో వస్తువులు కొనడానికి షాహిన్ నగర్ కు వెళ్లాడు.అతను మధ్యాహ్నం 1.30గంటలకు తన గదికి వచ్చి చూడగా తన భార్య, కొడుకు కనిపించలేదు.దీంతో మహమ్మద్ షఫీ తన భార్య,కొడుకు గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో పహాడీ షరీఫ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి మహోత్సవం...




**శివంపేట,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** శివంపేట మండలంలోని రత్నాపూర్ గ్రామంలో శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఊరిలో డీజే సౌండ్,యువకులతో జయంతి వేడుకలు సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.అలాగే శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ వచ్చే జయంతి వరకు విగ్రహ ప్రతిష్టాపన చేస్తానని సర్పంచ్ గారు మాట ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా శివాజీ సేవలను గుర్తు చేసుకుంటూ యుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు. మంత్రిమండలి,విదేశాంగ విధానం,పటిష్ఠమయిన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేసాడని నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం,తాను చేస్తున్న పనిపట్ల అంకితభావం,మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయి. భారతదేశాన్ని ఎందరో రాజులో ఏలినప్పటికీ ఈ లక్షణాలే శివాజీని గొప్పరాజుగా చేసాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి యువకులకు పిల్లలకు,గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మైనారిటీలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట





**సంక్షేమ పథకాలతో చేయూత**
**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ముస్లిం మైనారిటీలకు పెద్దపీట వేస్తున్నట్లుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.అభివృద్ధి,సంక్షేమ పథకాలతో చేయూత అందిస్తూ ఉపాధి కల్పిస్తున్నట్టుగా చెప్పారు.మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్,ప్రభుత్వం సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్,లు ప్రారంభించారని తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన ముస్లిం ఫకీర్/దూదేకుల,ఇతర బలహీన ముస్లిం మైనారిటీలు 5గురికి మోపెడ్(ఈ-బైక్)లను, "ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం"కింద 35మంది మైనారిటీ మహిళలకు రూ.50 వేల చొప్పున 100శాతం సబ్సిడీ కింద చెక్కులను గురువారం పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఇదే కాకుండా"ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి" పథకం కింద మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు, మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభం కోసం వర్క్ ఆర్డర్ల జారీ,తదితర సంక్షేమ పథకాలను కూడా కొత్తగా రాష్ట్రంలో అమలు చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.

**ఉప్పల్ నియోజకవర్గంలోని లబ్ధిదారుల వివరాలు**
**మోపెడ్ (ఈ-బైక్)ల లబ్ధిదారులు..**

మొహమ్మద్ అబ్దుల్ ఖలీద్, వేలుపునోరి ఖదీర్ బాషా, మిద్దె దూదేకుల హుస్సేన్, మొహమ్మద్ యాసిన్, పసుపుల మహబూబ్ సుభాని.

---ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం లబ్ధిదారులు రూ.50 వెళ్ళు ఆర్థిక సహాయం:అయేషా బేగం, షేక్ రసూల్ బి, ఖాదర్ బి, సాఫీగా, రేష్మా బేగం, ఎం డి ముంతాజ్ బేగం నజమీం బేగం, నజీమ్ సుల్తానా, నసీం బేగం షాహీ, సైడ్ నూర్ జహాన్, తెలబటి చిన్న కాసిం బి, జరీనా బేగం, షబానా బేగం, కౌసర్ ఫాతిమా వేలుపురి కాసిం బి పోతుగంటి పీరంబై మహమ్మద్ ఫహీమ్ బేగం తదితరులు ఆర్థిక సాయం అందుకున్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అకిటి ఆగం రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ముల్కపల్లి రాజేష్ ముదిరాజ్,విట్టల్ నాయక్, శ్రీనివాస్ యాదవ్ సర్ఫరాజ్, వంశీ, ఆఫ్జాల్ భాయ్ అన్వార్, ఫహీమ్, హుస్సేన్త నాగూరు బాషా, అల్లా బాషా, మౌలానా నవీసబ్ మస్తాన్ అన్వార్ బాషా మల్లికార్జున, సిద్ధమా తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఘన సన్మానం





**బండారు శ్రీవాణి వెంకటరావు అభినందనలు**

**ఉప్పల్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** ఉప్పల్ మీడియా క్లబ్( ప్రింట్&ఎలక్ట్రానిక్ మీడియా) నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమె నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా బండారు శ్రీవాణివెంకటరావు మాట్లాడుతూ..."సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకం,ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి, శ్రీప్రజల గొంతుకగా నిలబడాల్సిన బాధ్యత మీడియాపై ఉంది.ఉప్పల్ మీడియా క్లబ్( ప్రింట్ &ఎలక్ట్రానిక్ మీడియా) నూతన కమిటీ సభ్యులు సామాజిక బాధ్యతతో, ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాను.ప్రజల సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో మీడియా సహకారం చాలా అవసరం..ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించి మీడియా ప్రతినిధులు ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా సహకరించాలని కోరుకుంటున్నాను.ఉప్పల్ ప్రింట్ &ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేసే మంచి కార్యక్రమాలకు నాపూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది"అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# హబ్సిగూడ శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి**

**ఉప్పల్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా హబ్సీగూడ శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. హబ్సీగూడ స్ట్రీట్ నెంబర్ -8స్వాతి టిఫిన్స్ సెంటర్ వద్ద నిర్వహించిన ఈ వేడుకల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం స్థానికులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.ఈ సందర్భంగా కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. భరతమాత ముద్దుబిడ్డ ధైర్యానికి దేశభక్తికి వీరత్వానికి దైవభక్తికి మారుపేరు,శివాజీ మహారాజ్ 17ఏళ్ల చిరుప్రాయంలోనే యుద్ధం చేసి కోటలను గెలుస్తూ, మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి,వారి దురాగతాలకు చరమగీతం పాడారనిగుర్తు చేశారు. భారతదేశంలో మరాఠ సామ్రాజ్యాన్ని స్థాపించిన అలాంటి మహనీయుడి స్ఫూర్తి తీసుకొని హిందూ ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గన్నారం విజయ్ కుమార్,డివిజన్




యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వాసు, పార్టీ నాయకులు బాబు,జి.రాజు,సాయి కిరణ్,రవి, సుమన్,శివాజీ యూత్ కమిటీ సభ్యులు శివ వినోద్, వేణు రంజిత్ ఉమేష్ సిద్ధూ రాకేష్ రాహుల్, రాహుల్ స్మైలీ గోపి నాగేందర్ మధు మహేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వెంకటి మృతి పట్ల సంతాపం తెలిపిన దావ రమేష్



**బెల్లంపల్లి,ఫిబ్రవరి19 (సూర్యరేఖ)** బెల్లంపల్లి బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చేను రవికుమార్ వారి తండ్రి చేను వెంకటి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దావ రమేష్ రవికుమార్ కుటుంబ సభ్యులను వారి నివాసంలో పరామర్శించారు.ఈ సందర్భంగా చేను వెంకటి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తి ఇవ్వాలని దేవుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సీనియర్ న్యాయవాది చిప్ప మనోహర్,33వ వార్డు కౌన్సిలర్ పోలు శ్రీనివాస్,27వ వార్డు కౌన్సిలర్ శ్రావణ్,2వ వార్డు కౌన్సిలర్ వంశీ,పీక లక్ష్మణ్,కంకర సీను,రఫీ, గోవర్ధన్,మల్లేష్,కేంశెట్టి శ్రీనివాస్,తల్లపెల్లి కనకరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ సీఐ మహేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవికుమార్




**ఉప్పల్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** ఓయూ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న ఎం.మహేష్ ని గురువారం మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,కే.రాజేష్,విజయ్ కుమార్ దేశ్ పాండే,రవి తదితరులు కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ. మంగళ్ హాట్ పరిధిలో విశిష్ట సేవలు అందించి మంచి పేరు తెచ్చుకున్న సీఐ మహేష్,ఓయూ పరిధిలో విశిష్ట సేవలు అందించి ఉన్నతాధికారుల మన్ననలు పొందాలని,మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## చర్లపల్లిలో గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** జగిత్యాల రూరల్ మండలం చర్లపల్లి గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు.ఈఈ సందర్భంగా మాట్లాడుతూ...పల్లెలు బాగుంటేనే ప్రభుత్వాలు బాగుంటాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడిపల్లి వనిత ఆనంద్ రెడ్డి, ఉపసర్పంచ్ దుమల సుమన్,ఎంపీడీవో రమాదేవి,తహసిల్దార్ వరందన్ ఎంపీవో రవిబాబు,ఎఇ రాజమల్లయ్య, సీనియర్ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం,మండల జిల్లా ఫోరమ్ అధ్యక్షులు కట్ట రాజేందర్,బొలిశెట్టి గంగారెడ్డి,మాజీ సర్పంచ్ తిరుపతి,వార్డు సభ్యులు విజయ్,స్వరూప, రాజేందర్,రాజీరెడ్డి,విజయ,సర్పంచులు నాయకులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఘన సన్మానం



**ధన్వాడ,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ఉన్నతంగా ఎదిగిన విద్యార్థులకు గురువారం కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు.కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జేఈఈ మెయిన్స్ 20 26 పరీక్షలో అర్హత సాధించిన హర్షిత. జాతీయస్థాయి ఖోఖో ప్రతిభగనపర్చిన శైలజను కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజిబ్ తో పాటుగా అధ్యాపక బృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు.విద్యార్థులు ఇంకా రాణించి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం కళాశాలలో విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# బిజెపి నాయకులు పుప్పాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**ఉప్పల్,ఫిబ్రవరి19 (సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ ఆదర్శనగర్ కాలనీలో బిజెపి సీనియర్ నాయకులు పుప్పాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ జి.శ్రీనివాస్ శర్మ, బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్, సీనియర్ నాయకులు పలుగుల యాదగిరి ఆకుల ఆంజనేయులు రామరాజు యాదవ్ అజయ్ గుప్తా,నల్లు పురుషోత్తంరెడ్డి, అశోక్ రెడ్డి,నాగు నరసింహ లక్ష్మణ్,పలుగుల వేంకటేష్,శ్రీనివాస్ చారి, మల్లారెడ్డి తదితరులు పాల్గొని ఛత్రపతి మహారాజ్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ శర్మ,పుప్పాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు కుంకుమ చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు

# రామంతాపూర్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్విఎస్ఎస్ ప్రభాకర్

**ఉప్పల్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** రామంతపూర్ లోని చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎన్విఎస్ఎస్ ప్రభాకర్,మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి,లు పాల్గొన్నారు.శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ...చత్రపతి శివాజీ 1630-1680 పశ్చిమ భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప యోధుడు పరిపాలకుడు ఫిబ్రవరి 19--1630 నా శివనేరి కోటాలో జన్మించిన శివాజీ తల్లి జీజాబాయి



తండ్రి షాహాజీ భోన్స్లే మార్గదర్శకత్వంలో చిన్న వయసులోనే తోర్నకోటను గెలిచి,గెరిల్లా యుద్ధ తంత్రం ద్వారా మొగల్ బీజాపూర్ సుల్తానాలను ఎదిరించి స్వరాజ్యాన్ని నెలకొల్పారు.ఒక హిందూ రాష్ట్రీయ కొరకు పోరాడిన యోధుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకు



లు తిండేరు హనుమంతరావు తాళ్ల బాలకృష్ణగౌడ్ వల్లపు జగన్ యాదవ్ కొంపల్లి ఉప్పలయ్య పెంట శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ విపి గౌతమ్,జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి19(సూర్యరేఖ)**జగిత్యాల జిల్లా నూకపెల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు.లబ్దిదారుల వివరాలు, పాఠశాల ఏర్పాటు గురించి మరియు కల్పిస్తున్న మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగిత్యాల పట్టణం15 వార్డు గాంధీనగర్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ విపి గౌతమ్, ఐఏఎస్,జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ...నూకపెల్లి డబుల్ బెడ్ రూమ్ ప్రదేశంలో లబ్దిదారులకు అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని ఈ ప్రాంతంలోనే పాఠశాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం రూ.5లక్షల అందజేస్తుందని తెలిపారు.ఇటుక,కంకర,బేస్మెంట్



పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని,మేస్త్రిలు కూడా సహకరిచాలని నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించారు.గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులను మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీలు,కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని



తెలిపారు.ఆర్థిక పరమైన సమస్యలుంటే మెప్మా సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని అన్నారు.దశలవారిగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పలు మార్కింగ్,బెస్మెంట్,స్లాబ్ లెవెల్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లాలో పదవతరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

**జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ లత**

**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి 19(సూర్యరేఖ)** ఎస్ఎస్సి పరీక్షల సన్నద్ధతకై జగిత్యాల జిల్లా అధికారుల సమన్వయ సమావేశం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బి.ఎస్ లత ఆధ్వర్యంలో 2025 -26 సంవత్సరానికి ఎస్ఎస్సి పరీక్షల సన్నద్ధతకై అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(రెవిన్యూ)బి.ఎస్.లత మాట్లాడుతూ...రాబోయే ఎస్ఎస్సి పరీక్షల కోసం అన్ని శాఖలు సమర్ధ వంతంగా సన్నద్ధం కావాలని,విద్యార్థులకు ఎట్టి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ పరీక్షా కేంద్రాల దగ్గర ఎటువంటి లోటుపాట్లు లేకుండా విద్యార్థులకు ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని వివరిస్తూ వైద్య సదుపాయం రవాణా సౌకర్యం, పోస్టల్ శాఖపరమైన చర్యలు 144 సెక్షన్ అమలు చేయడం లాంటివి,విద్యుత్ సౌకర్యం,ప్రమాదాల పట్ల ,విద్యార్థుల భద్రతా పట్ల ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని విద్యార్థులు 100 శాతం లక్ష్యాలను సాధించుటకు తోడ్పాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము మరియు జిల్లా పరీక్షల విభాగం అధికారి




నరేందర్,జిల్లా స్థాయి అధికారులు, పోలీసు రెవెన్యూ,వైద్య ఆర్టీసీ,ట్రెజరీ,ఫైర్ అండ్ సేఫ్టీ జిల్లా పంచాయతీ శాఖ,విద్యుత్ శాఖ పోస్టల్ శాఖ, జిల్లా స్థాయి అధికారులు మున్సిపల్ కమిషనర్లు మరియు తదితరులు హాజరయ్యారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డికి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నుకునే అవకాశం.?



**జగిత్యాల జిల్లా ఫిబ్రవరి19(సూర్యరేఖ)** జగిత్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ లో రెండు వర్గాల మధ్య జరుగుతున్న పోరుకు కాంగ్రెస్ అధిష్టానం వర్గం చెక్ పెట్టేందుకు మాజీమంత్రి జీవన్ రెడ్డిని ఢిల్లీకి రమ్మని పిలుపు వచ్చింది.దీన్ని బట్టి చూస్తే ఏప్రిల్ నెలలో రెండు రాజ్యసభ సీట్లు తెలంగాణ నుండి అభిషేక్ సంఘ్వి,మాజీ శాసనసభ స్పీకర్ సురేష్ రెడ్డి,స్థానాలు ఏప్రిల్ నెలలో ఖాళీ కావడం మార్చి16 నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని,మాజీమంత్రిని బుజ్జగించేందుకు ఢిల్లీకి రమ్మని అధిష్టాన వర్గం పిలిచింది. తెలంగాణ నుండి రాజ్యసభ సీట్ ఇచ్చి జీవన్ రెడ్డికి చెక్ పెట్టొచ్చని అధిష్టానం భావిస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.గతంలో జీవన్ రెడ్డి ఢిల్లీ అధిష్టాన వర్గం పిలిస్తే పోయి బుజ్జగించడంతో ఒప్పుకొని తిరిగి హైదరాబాద్ చేరుకున్నాడు.కానీ ఇప్పుడు మాత్రం తాడోపేడో అన్నట్టు అధిష్టాన వర్గంతో అనేందుకు జీవన్ రెడ్డి ఢిల్లీ పయనం అయ్యే విధంగా ఉంది.అది కాక రాష్ట్రంలో ఉన్న మొత్తం క్యాబినెట్ను ముఖ్యమంత్రితో సహారాష్ట్ర పిసిసితో కలిసి అందరు ఢిల్లీకి రమ్మని అధిష్టానం వర్గం పిలుపు ఏంటిది అని తెలంగాణ మొత్తం క్యాబినెట్ ను రమ్మని పిలవడంలో అంతర్యం ఏమిటి అని పలువురు రాజకీయ విశ్లేషకులు మార్పు ఏమైనా ఉందా అని అభిప్రాయపడుతున్నారు.

## రాయికల్ సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి19 (సూర్యరేఖ)** మహారాష్ట్ర గర్వకారణమైన మహావీరుడు హైందవ స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ 396వ జయంతిని గురువారం సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమము ముఖ్యఅతిథులు నూతన రాయికల్ మున్సిపల్ చైర్పర్సన్ కటకం రవీందర్ వాయిస్ చైర్పర్సన్ తరగ సౌజన్య-శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ...శివాజీ మహారాజ్ ధైర్యం,దూరదృష్టి పరిపాలన నైపుణ్యంలో భారత చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారని,శివాజీ చూపిన మార్గం కేవలం చరిత్రకే పరిమితం కాకుండా ఆయన ఆదర్శాలను మన జీవితాల్లో అమలు చేస్తే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘమిత్ర యూత్ రాయికల్ అధ్యక్షుడు జిల్లాల సుధాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జిల్లాల సూర్యంరెడ్డి, కోశాధికారి పాలడుగు అనిల్ రెడ్డి,శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లాల పెద్ద మల్లారెడ్డి,కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఎద్దండి భూమారెడ్డి,సింగిల్ విండో మాజీ అధ్యక్షులు పడిగల రవీందర్రెడ్డి,ఎద్దండి లింగారెడ్డి,కొయ్యడి మహిపాల్ రెడ్డి,దమ్మ గంగారెడ్డి,జిల్లాల రాజారెడ్డి,బోడుగా మోహన్ రెడ్డిలు సంఘమిత్ర యూత్ మరియు శివాజీ రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**పాల్గొన్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు**





**ఉప్పల్,ఫిబ్రవరి19 (సూర్యరేఖ)** రామంతపూర్లో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో కలిసి మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ...ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు ప్రజాహిత పరిపాలనతో భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఆయన ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.అంతకుముందు జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్,బేతి సుభాష్ రెడ్డి కార్యక్రమంలో భాగంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం స్థానికులు యువత పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపన అధ్యక్షులు తిందేరు హనుమంతరావు, అసోసియేషన్ సభ్యులు ప్రజాప్రతినిధులు కాలనీ వాసులు మరియు యువత పాల్గొన్నారు.

# అంబారిపేటలో వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్







**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట రైతు వేదిక వద్ద వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025-26 కార్యక్రమంలో భాగంగా రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్ల మరియు యంత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు యంత్రాలను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ జగిత్యాల అర్బన్ మండలం వార్డు సభ్యులు 5రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో డిఎఒ భాస్కర్,సర్పంచ్ గోడిసెల గంగాధర్,ఉప సర్పంచ్ నారాయణ,ఎంపీడీవో విజయ లక్ష్మి, ఎంపీవో వాసవి, ఎడిఎ తిరుపతి రాయికల్ అగ్రికల్చరల్ ఆఫీసర్ ముక్తేశ్వర్ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా విప్లవకారుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** లంగర్ హౌస్ డివిజన్ పరిధిలోని బాపునగర్ ప్రాంతంలో టీమ్19 శివాజీ మహారాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ పాలక సభ్యలు జెన్నా సుధాకర్,జొన్నాడ నితీష్ రెడ్డి,ఉదయ్ గౌడ్,అరుణ్ యాదవ్, సంతోష్,దినేష్ యాదవ్,చరణ్ తేజ,శివ తదితర యూత్ సభ్యులు పాల్గొని శివాజీమహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అయన చూపిన ధైర్య సాహసాలను నెమరువేసుకున్నారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ. ఛత్రపతి శివాజీ మహారాజ్ అనగానే ఓగొప్ప పోరాట యోధుడు గుర్తుకువస్తారని,శక్తిమంతులైన మొగలాయి రాజులను శివాజీ మహారాజ్ తన యుద్ధ తంత్రాలతో వణికించిన అద్వితీయమైన యుద్ధ నైపుణ్యమే గుర్తుకొస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బస్తీవాసులను,బాట ప్రయాణికులకు మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

## వచ్చే ఎన్నికల్లో సండ్ర వెంకట వీరయ్య ఓటమి తప్పదు

- పిడమర్తి రవి



**ఖమ్మం,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** సర్పంచ్ ఎన్నికల్లో 10 సీట్లు సర్పంచులు గెలవగానే ఎగిరి గంతేసినకు సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీలో సీటు తగ్గడంతో చతికిలపడ్డాడు.టిడిపిలో గెలిచి బీఆర్ఎస్ లోకి వచ్చి ఈ ప్రాంత ప్రజల్ని అవమానపరిచాడని,ఈ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ లేదన్నారు.వచ్చే ఎన్నికల్లోనైనా ఆయన కూటమి తప్పదు పార్టీలు మారిన వారిని ఈ ప్రాంత ప్రజలు క్షమించరన్నారు.అందుకే రానున్న ఎన్నికల్లోనైనా చంద్రకు ఆయన తరుపున పని చేసే అభ్యర్థులకు పోటీ చేసి అభ్యర్థులకు ఓటమి తప్పదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఒకలగడ్డ సోమచంద్రశేఖర్,దుర్గారావు,మీసాల మహేష్,నక్క మహేష్ పాల్గొన్నారు.

## శివాజీ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం...





**శివంపేట,ఫిబ్రవరి19 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలం )లోని చండిలో గ్రామ సర్పంచ్ గైనిబైటి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకి విగ్రహ ధాత శివంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గ్రామంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ గైనబైటి ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మన హిందూ ధర్మానికి ఒక గర్వించదగ్గ వ్యక్తి అని, హిందూ ధర్మాన్ని కాపాడడానికి చావును సైతం లెక్కచేయకుండా పోరాటం చేశాడని ఈ సందర్భంగా ఆయనను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సౌజన్య నరేష్, గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు సందిల శ్రీనివాస్ గౌడ్, అబ్దుల్ లతీఫ్,కర్రె వీరేష్,పూదరి ఆంజనేయులు, నర్సింగ్ ఆంజనేయులు వెన్నెల నాగరాజు, గ్రామయువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్మజ్యోతిరావు పూలే యువ మంచ్ ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు.



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్ ఆధ్వరంలో హిందూ సామ్రాట్ శ్రీశివాజీ మహారాజ్ జయంతి వేడుకలు పురానాపూల్ దర్వాజా దగ్గర ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జ్యోతిరావు పూలే యువ మంచ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.ప్రభాకర్,అతిదులుగా రాష్ట్ర అధ్యక్షులు కే.యం.గురు చరణ్,రాష్ట్ర యువజన అధ్యక్షులు పుట్టపాక మహేందర్ లు శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పులమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పందుల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మదన్ మోహన్



**సదాశివనగర్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** ఎల్లారెడ్డి నియోజకవర్గం,తాడ్వాయి మండల కేంద్రంలో మహానీయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్ శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...దేశానికి శివాజీ మహారాజ్ చేసిన సేవలు ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.సమాజంలో దేశభక్తి, ధర్మనిరతికి ఆయన జీవితం మార్గదర్శకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి..

డిపిఓ సుధాకర్ రెడ్డి



**ధన్వాడ,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** ప్రభుత్వం ఇచ్చే నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిపిఓ సుధాకర్ రెడ్డి అన్నారు.ధన్వాడ రైతు వేదికలో గురువారం వార్డు సభ్యుల శిక్షణ శిబిరాన్ని సందర్శించి వార్డు సభ్యులతో మాట్లాడారు.చట్టాలపై విధులు బాధ్యతలపై ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులకు అవగాహన ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఐదు రోజులపాటు శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని డిపిఓ అన్నారు.జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.ప్రస్తుతం నూతనంగా గెలిచిన వార్డు సభ్యులందరికీ శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ శిక్షణలో గ్రామ పంచాయతీకి వచ్చే నిధులు సమావేశాలు తదితర అంశాల గురించి తెలుసుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు.ప్రస్తుతం గ్రామాల్లో అనేక సమస్యలు పరిష్కరించుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు.ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు శిక్షకులు పాల్గొన్నారు

## అల్లిపూర్ మల్యాల బాలయ్య యాదవ్ కు రూ.2లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును,బంధువులకు అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ కు చెందిన మల్యాల బాలయ్యయాదవ్ ప్రమాదవసత్తు చెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బాలయ్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా రెండు లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించారు.గురువారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితిడీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందజేశారు ఈ కార్యక్రమంలో రాయికల్ మాజీ ఎంపీటీసీ కో ఆప్షన్ నెంబర్ ముఖిద్,గ్రామస్తులు పాల్గొన్నారు

## శివాజీ ఆశయులు ఆదర్షంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడవాలి..

మిత్ర కృష్ణ



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** కార్వాన్ బాంజావాడి మరాఠమండల్ శాఖ అధ్యక్షులు పరమేష్ ఆధ్వర్యంలో చిత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిత్ర అసోసియేట్ ఛైర్మెన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రముఖ సంఘ సేవకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ,అతిథులుగా యువ నేత మిత్ర అభిషేక్ లు పాల్గొని శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..యువత శివాజీ ఆశయలు,సిద్ధాంతాలను ఆదర్షంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజేందర్ యాదవ్ తెలంగాణ మరాఠా మండల్ కమిటీ సభ్యులు నరేష్ రావు జాదవ్,మితేష్ జాదవ్ కామేశ్వర నల్వడే మోహన్ జీ కల్పన సీమా దుర్గేశ్వరి ఆశా తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ డి.ఈ.ఓబాలునాయక్,డిప్యూటీ ఐ.ఓ.ఎస్(ఆసిఫ్ నగర్1)సంతోషమ్మ,లకు ట్రస్మా ఘన సన్మానం.



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు విద్యాశాఖ గోల్కొండ డి.ఈ.ఓగా బాలు నాయక్,డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ (ఆసిఫ్ నగర్1)సంతోషమ్మ,లు విధి నిర్వహణ భాద్యతలు చేపట్టిన సందర్బంగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్ హైద్రాబాద్ వర్కింగ్ ప్రసిడెంట్,ఆసిఫ్ నగర్ మండల గౌరవ అధ్యక్షుడు బి.గాలయ్య,ట్రస్మా హైద్రాబాద్ ఉపాధ్యక్షులు,ఆసిఫ్ నగర్ మండల అధ్యక్షులు రవికుమార్ కాపూరిల బృందం మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి,శుభాభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్కరించి,శుభాభినందనలు తెలిపినవారిలో ట్రస్మా ఆసిఫ్ నగర్ మండల కార్యదర్శి టి.జితేందర్ సింగ్,ట్రస్మా ఆసిఫ్ నగర్ మండల కోశాధికారి రాంకుమార్,ట్రస్మా ఆసిఫ్ నగర్ మండల ఉపాధ్యక్షులు రతన్ ప్రకాష్ జైస్వాల్,పాలకవర్గం బాల్ రాజ్ కవులే,కిషోర్ కుమార్,మితిలేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ నాయకులు బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి19 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతి ఉత్సవాల కార్యక్రమం బీజేపీ సీనియర్ నాయకుడు జి.బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోల్కొండ పోచంపల్లి జిల్లా ఇంచార్జ్ వై.శ్రీధర్ సీనియర్ నాయకులు ఎన్.రవి,పి. రవీందర్,స్వామి,ఈ వేణుగోపాల్ గుడిసె యాదయ్య,పవన్,రాజ్,డి యాదగిరి,వై. హరగోపాల్ కవిత సందీప్ సునీల్ రాకేష్ శశి అరుణ్ సురేష్ జ్ఞానేశ్వర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్య విద్యార్థి నిరంతరం అధ్యయనం

# వయసు 80 డిగ్రీ పట్టాలు 800

**నంద్యాల రఘురాంరెడ్డి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు**
**ఎమ్మెల్యే ఆదేశాలతో సన్మానం చేసిన కాలేరు యమునా..**
**బాయ్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు కాలేరు**
**జై నవీన్**





**ఉప్పల్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడకు స్నేహనగర్ లో నివాసం ఉండే సీనియర్ సిటిజన్ లయన్ నంద్యాల రఘురాంరెడ్డి వయస్సు 80డిగ్రీ పట్టాలు 800,విద్య రంగంలో ఆయన చేసిన కృషి సాధనను గుర్తించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు గిన్నిస్ బుక్ లో అవకాశం కల్పిస్తూ అవార్డుతో సత్కరించారు.సుమారు 18 సంవత్సరాలు కష్టపడి చదివి ఎనిమిది వందల డిగ్రీ పట్టాలు పుచ్చుకొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులోకి ఎక్కారు. ఇందులో డిప్లమో సర్టిఫికెట్ కోర్సులు ఐర్లాండ్ కు చెందిన ఎలిసన్ స్టడీ సర్కిల్ వంటి అంతర్జాతీయ ఆన్లైన్ కోర్సులు ఉన్నాయి.ఈనెల 9వ తేదీన మధ్య ప్రదేశ్లో నిర్వహించిన కార్యక్రమంలో గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ ప్రతినిధులు ఈఅవార్డును ప్రధానం చేశారు. నంద్యాల రఘురాంరెడ్డి చదువుకోవడానికి వయస్సు తో పనిలేదనేది నిరూపించి యువతకు సందేశాన్ని తెలిపారు. 35సంవత్సరాలు సామాజిక సేవలో ఉన్న రఘురాంరెడ్డి ఇంతకుముందు ఐఎన్ జి వైశ్యబ్యాంక్ మేనేజర్ పనిచేసి స్వచ్ఛందంగా ఉద్యోగాని కీ విరమణ చేశారు.35 సంవత్సరాల లయన్స్ క్లబ్ లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ ప్రతిభావంతులైన విద్యార్థులకు ఫీజులు చెల్లించి వారి ఎదుగుదలకు కృషి చేశారు. అనేక రంగాలలో తనదైన శైలిలో సేవ చేస్తూ మరోవైపు విద్యార్థత సాధనలో నిరంతరం శ్రమించారు మేనేజ్మెంట్ లీడర్ షిప్ బిజినెస్ అండ్ సెంటర్ ప్రేన్యూర్ షిప్ ఎన్విరాన్మెంటల్ స్టడీస్ సస్టైనలేబ్యూటీ సోషల్ డెవలప్మెంట్ అండ్ కమ్యూనిటీ ఫెలోషిప్ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ తదితర పట్టాలు పొందారు.విషయాన్ని తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో కాలేరు యమునా బాయ్ ట్రస్ట్ చైర్మన్ హబ్సిగూడ డివిజన్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కాలేరు జై నవీన్ సంజయ్ జైన్ రాజుమహేందర్,లు నంద్యాల రఘురాంరెడ్డిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# ధన్వాడలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు







**ధన్వాడ,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** మండల కేంద్రమైన ధన్వాడలో గురువారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.శివాజీ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శివాజీ చిత్రపటాని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా శివాజీ త్యాగాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఏబీవీపీ హిందూ వాహిని బిఆర్ఎస్ పార్టీల నాయకులు పాల్గొని శివాజీ చిత్రపటానికి పూజలు చేశారు సింగల్ విండో మాజీ అధ్యక్షులు రామచంద్రయ్యమాజీ ఎంపిటిసి మల్లయ్య,బిఆర్ఎస్ నాయకులు శివారెడ్డి,వడ్ల శాంతి కుమార్,మల్లేష్ గౌడ్, హిందూ వాహిని జిల్లా సంయోజక్ జుట్ల సుదర్శన్ గౌడ్ సందరవి చక్రి కురుమూర్తియాదవ్ నారాయణ,వీరేష్ కుమార్ గౌడ్ రిటైర్డ్ ఉపాధ్యాయులు బాలకృష్ణయ్య తోపాటుగా పలువురు పాల్గొన్నారు అదేవిధంగా జర్నలిస్ట్ కేంచే రఘురాజ్...బిజెపి నాయకులు కురుమూర్తి యాదవ్ తనయుడు వేదాంత యాదవ్,లను శివాజీ వేషధారణ వేయించారు.ఈ వేషధారణ ఎంతగానో ఆకట్టుకుంది.

# అభివృద్ధి నిరంతర ప్రక్రియ







**సిసి రోడ్డు పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే**
**టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని రాజేంద్రనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.గురువారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని మధుబన్ కాలనీ,దుర్గానగర్,లక్ష్మిగూడ కాలనీలలో రూ.2.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు స్థానిక నాయకులు,అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని అన్నివేళలో ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డిసి,ఈఈ కాలనీ వాసులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మహిళా అభివృద్ధికి సహకరించాలి

**- మున్సిపాలిటీ నూతన చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్,వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి**



**ఖమ్మం,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో 17 సమాఖ్యలలో ఉన్న రిసోర్స్ పర్సన్ లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మున్సిపాలిటీ పరిధిలోని రిసోర్స్ పర్సన్ లకు గత ఏడు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని ఆ సమస్యను పరిష్కరిస్తానని,త్వరలో జీవనోపాదుల కొరకు రుణ సౌకర్యం,పట్టణంలోని అర్హత కలిగిన మహిళల కొరకు స్త్రీ నిధి బ్యాంకు లింకేజీ,చిరు వ్యాపారులకు రుణాలు అందించేందుకు అధికారుల తో మాట్లాడి వారి ఆర్థిక అభివృద్ధికి శాఖ పరంగా తోడ్పాటు అందిస్తానని అన్నారు.పట్టణంలో ఎలాంటి విభేదాలు లేకుండా సమన్వయంగా మహిళల అభివృద్ధికి కృషి చేయాలని రిసోర్స్ పర్సన్లను కోరారు.ఎలాంటి సమస్యలు ఉన్నా సరే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు,మండల నాయకులు దామాల దయాకర్ రావు,రిసోర్సు జొన్నలగడ్డ కుమారి అనూష శివనాగలక్ష్మి,పద్మ,లక్ష్మి,సాహెదా బేగం మంగమ్మ కృష్ణకుమారి పుష్ప రమ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్లకు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ జిందం రాజేష్ సన్మానం



**రాయికల్,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** స్థానిక ప్రభుత్వ కళాశాల జగిత్యాల జిల్లా రాయికల్ ప్రిన్సిపాల్ జిందం రాజేష్,కళాశాల అధ్యాపక సిబ్బంది కలిసి రాయికల్ మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన కట్కం రవీందర్,వైస్ చైర్మన్ తురగ సౌజన్య- శ్రీధర్ రెడ్డిలను కళాశాల పక్షాన ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ..కళాశాలకు అభివృద్ధి కోసం అన్ని విధాలా సహకరిస్తానని సమస్యలు ఏమున్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది చౌడారపు శ్రీనివాస్,రాజమౌళి దేవేందర్ రాజేంద్రప్రసాద్ గంగారెడ్డి రహీం శ్రీనివాస్,భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ ప్రముఖ నాయకులు....



**శివంపేట,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** నర్సాపూర్ నియోజకవర్గం మెదక్ జిల్లా శివంపేట్ మండలంలోని పిల్లుట్ల గ్రామంలో బిజిఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి సంతోష-గంగాధర్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి మహారాజ్ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి,మండల పార్టీ నాయకులు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వారికి పూలమాలతో సత్కరించి ఘన నివాళులు అర్పించారు.భారతదేశం గర్వించదగ్గ వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ 1630 ఫిబ్రవరి 19 తారీకున వైశాఖ మాసం శుక్లపక్ష తదినాడు పూణే జిల్లాలోని జొన్నారు పట్టణం దగ్గర శివనేరు కోటలో షాహాజీ & జిజి బాయి పుణ్య దంపతులకు జన్మించాడని గుర్తు చేశారు.తన తల్లి అందరిలా కాకుండా చిన్నప్రాయంలోని విద్యాబుద్ధులు,ఉక్కుపాలతో ధైర్య సాహసాలు నేర్పిందన్నారు.భారతదేశం గర్వించదగ్గ యోధుడిలా,స్త్రీల పట్ల గౌరవాన్ని మొగులాల్ సామ్రాట్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన మహావీరుడని కొనియాడారు.హిందూ సనాతన ధర్మాన్ని చాటిన మహావీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని వారు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో శివంపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం రాధాకృష్ణ,శ్రీశైలం యాదవ్,సంద్ర సుదర్శన్,రూప్లతండా సర్పంచ్ కిషన్ నాయక్,దడిగ నరేష్,బండారి నాగేష్,బండారి నాగేందర్,కుమ్మరి నాగరాజు పిల్లి నరసింహులు,బండారి సాయి కిరణ్,బండారి రాజు,ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్,పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు







**రాజేంద్రనగర్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** బానిసత్వంలో ఉన్న ప్రజల్లో ఆత్మగౌరవాన్ని నింపి,మన రాజ్యం అనే భావనను కలిగించిన మహనీయుడు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.శివాజీ జయంతి సందర్భంగా ఆయన రాజేంద్రనగర్ నియోజక వర్గంలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ వద్ద గల శివాజీ విగ్రహానికి,బృందావన్ కాలనీ వద్ద గల శివాజీ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారన్నారు. శత్రువుల ఇంటి మహిళలను కూడా తల్లులుగా గౌరవించిన గొప్ప సంస్కారం ఆయనదన్నారు.నేటి సమాజానికి ఈ క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు.ఎంత పెద్ద కష్టమైనా,ఎంత శక్తివంతమైన శత్రువైనా యుక్తితో ధైర్యంతో ఎదుర్కోవచ్చని ఆయన నిరూపించారు. శివాజీ మహారాజ్ కేవలం ఒక ప్రాంతానికో,ఒక వర్గానికో పరిమితం కాదన్నారు.ఆయన యావత్ భారత దేశానికి గర్వకారణమన్నారు.ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని,కులమతాలకు అతీతంగా సమాజ అభివృద్ధి కోసం మనమందరం కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

# బీజేపీ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు







**రాజేంద్రనగర్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** శత్రువును బలహీనంగా భావించవద్దని,అలాగని అతనికి భయపడి నీ బలాన్ని తక్కువ అంచనా వేయవద్దని శివాజీ మహారాజ్ నమ్మారని బీజేపీ నాయకులు అన్నారు.గురువారం బీజేపీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ ఆధ్వర్యంలో మైలార్ దేవ్ పల్లి శివాజీ చౌరస్తాలో శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ...అత్యంత పరాక్రమ వంతుడు హిందూ సామ్రాజ్య స్థాపకుడు ధైర్యం విరత్వానికి ప్రతీక, ధర్మ రక్షణకి అంకితమైన హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు.ధైర్యం లేని వాడు విజయం సాధించలేడు ఆశయం లేని వాడు ముందుకు సాగలేడని వివరించిన మహనీయుడని కొనియాడారు.

# టీఎక్స్ హాస్పిటల్స్ మియాపూర్‌లో 5వ బ్రాంచ్ ప్రారంభం







**-- హాజరైన ప్రముఖ నటుడు బాబు,ప్రముఖ నటి సంయుక్త మీనన్,నటుడు అఖిల్ ఉందమర్రి**

**హైదరాబాద్,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** టీఎక్స్ హాస్పిటల్స్ మియాపూర్‌లో ఐదవ బ్రాంచ్‌ను ఘనంగా ప్రారంభించి మరో ముఖ్యమైన మైలు రాయిని సాధించింది. నైతికత నాణ్యత ఆధునిక వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ విస్తరణ చేపట్టబడింది. ప్రారంభ కార్యక్రమం ఉదయం సంప్రదాయ హోమం పూజలతో ప్రారంభమై,అనంతరం ప్రముఖ నటుడు బాబు మోహన్,ప్రముఖ నటి సంయుక్త మెనన్,నటుడు అఖిల్ ఉద్దేమరిల చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్,దీపప్రజ్వలన కార్యక్రమాలు నిర్వహించబడినాయి.ఈ కార్యక్రమానికి వైద్యులు ఆహ్వానిత అతిథులు హాజరయ్యారు. మియాపూర్ లో ఏర్పాటు చేసిన ఈ మల్టీ-స్పెషాలిటీ సెంటర్ ఆధునిక వసతులు అధునాతన నిర్ధారణ పరికరాలు,సిస్టమేటిక్ క్లినికల్ ప్రోటోకాల్స్‌తో రూపుదిద్దుకుంది.ముఖ్య స్పెషాలిటీల్లో ఈ కేంద్రాన్ని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్గా అభివృద్ధి చేయాలని,భవిష్యత్తులో అడ్వాన్స్‌డ్ రోబోటిక్ శస్త్రచికిత్స సేవలు అందుబాటులోకి తీసుకురావాలని యాజమాన్యం వెల్లడించింది.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కీర్తికర్ రెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దీపక్ రాజు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవీంద్ర రెడ్డి,సీఓఓ డాక్టర్ శ్రీకాంత్,వొడ్నాల సంస్థ నాణ్యత ఆధారిత పేషెంట్-సెంట్రిక్ వైద్య సేవల పట్ల తమ కట్టుబాటును పునరుద్ఘాటించారు.అలాగే సీనియర్ మేనేజ్‌మెంట్ సభ్యులు పాండురంగ రెడ్డి నవ్య వాణి డాక్టర్ రవి కిరణ్,జనార్ధన్ కొత్త బ్రాంచ్ మియాపూర్ పరిసర ప్రాంత ప్రజలకు ప్రత్యేక వైద్య సేవలను మరింత చేరువ చేస్తుందని తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీఎక్స్ హాస్పిటల్స్ కన్సల్టెంట్లు, స్థానిక మీడియా ప్రతినిధులు డిజిటల్ ఇన్‌ఫ్లుయెన్సర్లు పాల్గొన్నారు.హైదరాబాద్‌లో ఐదు బ్రాంచ్‌లతో టీఎక్స్ హాస్పిటల్స్ విశ్వసనీయత నైపుణ్యం సేవాభావంతో వైద్య రంగంలో ముందంజలో కొనసాగుతోంది.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేషెంట్లకు పాలు,పండ్లు,బ్రేడ్ పంపిణి



**రాయికల్,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో నూతనంగా స్థాపించ బడిన అమ్మ ఫౌండేషన్ (స్వచ్ఛంద సేవా సంస్థ) ఆధ్వర్యంలో గురువారం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి లో పేషంట్లకు పాలు,పండ్లు,బ్రేడ్ పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన మోసరపు విజయ్ గౌడ్ కూతురు సహస్ర జన్మదినం,పట్టణానికి చెందిన సుధవేని మురళి గౌడ్-లత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఈ పంపిణీ కార్యక్రమం చేస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొగిలి పాక మహేష్,పొన్నం తిరుపతి గట్టు రాజ శేఖర్ మోసరపు విజయ్ సుదవేణి మురళి మోసరపు రాజు అల్లకొండ అశోక్ మోసరపు సంతోష్ ఆత్రం శేఖర్ తాటిపాముల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## రాయికల్ మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్ లకు ఘన సన్మానం

**- శివాజీ రైతు గోనె రెడ్డి కాపు సంఘం రాయికల్ కార్యవర్గం**



**రాయికల్,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ కటకం రవీందర్ ని వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి,మూడో వార్డు కౌన్సిలర్ రాకేష్ లను శివాజీ రైతు గోనె రెడ్డి కాపు సంఘం రాయికల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ కటకం రవీందర్ మాట్లాడుతూ. రాయికల్ పట్టణ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రాయికల్ పట్టణ అభివృద్ధికి అందరి సూచనలు,సలహాలు మేరకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జిల్లాల పెద్ద మల్లారెడ్డి, కోశాధికారి కడపటి రాజేందర్రెడ్డి,కార్యవర్గ సభ్యులు జిల్లాల రాజారెడ్డి, దమ్మ గంగారెడ్డి,సంఘమిత్ర యూత్ అధ్యక్షుడు జిల్లాల సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి జిల్లాల సూర్యం రెడ్డి,కోశాధికారి పాలడుగు అనిల్ రెడ్డి మాజీ సర్పంచ్ ఎద్దండి భూమారెడ్డి,కేడీసీసీ మాజీ మెంబర్ పడిగల రవీందర్ రెడ్డి ఎద్దండి లింగారెడ్డి,బోడగం మోహన్ రెడ్డి,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు......





**శివంపేట,ఫిబ్రవరి19(సూర్య రేఖ):** నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలం పిలుట్ల గ్రామానికి చెందిన మంగళ్పర్తి అంజయ్య మల్లమ్మ దంపతులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో తమ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు.గురువారం రోజున గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి హాజరై గృహప్రవేశం చేసి వారికి పట్టు వస్త్రాలు పెట్టి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. "ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరు తోందన్నారు.పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ద్వేయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,ప్రముఖ సంఘ సేవకులు బీసి నాయకులు బండారి గంగాధర్,మాజీ జడ్పీటీసీ లక్ష్మి కాంతం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాధా కృష్ణ,గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి,శ్రీశైలం యాదవ్, సంద్ర సుదర్శన్,మన్నే శ్రీను సర్పంచ్ కిషన్ నాయక్,దాడిగే నరేష్,బండారి నాగేష్,కుమ్మరి నాగరాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం మండలంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు...





**కొల్చారం,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** కొల్చారం మండలంలోని వరిగుంతం,చిన్న ఘనపూర్ పైతర,అప్పాజీపల్లి వివిధ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరణ చేసి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో విగ్రహ భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామ నాయకులు కమ్మరి శేఖర్ మాట్లాడుతూ..యువతకు స్ఫూర్తిగా స్వాభిమానమే ఆయుదంగా ధర్మ రక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచే మహోన్నత నాయకుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు.కోట్లాది భారతీయులకు స్ఫూర్తి భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన అన్నారు.చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను ఆయన వీరత్వాన్ని స్మరించుకుంటూ వరిగుంతం గ్రామంలో వీధుల గుండా పెద్ద ఎత్తున ర్యాలీగా వస్తు జై చత్రపతి శివాజీ మహారాజ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వరిగుంతం గ్రామం చత్రపతి శివాజీ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ పౌరుషానికి ప్రతీక





**శివాజీ సేవలు చిరస్మరణీయం..**
**శివాజీ మహ రాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**


**రాజేంద్రనగర్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** ధైర్యం,సాహసం,స్వాభిమానానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్ అని మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ అన్నారు.గురువారం శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి,బృందావన్ కాలనీల లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పలు శివాజీ విగ్రహాలను సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆయన ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు.వెంకటేష్ తో పాటు బీఆర్ఎస్ నాయకులని శివాజీ అసోసియేషన్ కాలనీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ...హిందూ ధర్మాన్ని,దేశ గౌరవాన్ని కాపాడేందుకు ఆయన చూపిన పరాక్రమం యుగయుగాల పాటు ప్రేరణగా నిలుస్తుందని కొనియాడారు.శత్రువులపై సాహసోపేతంగా పోరాడుతూ,ప్రజల సంక్షేమాన్ని రాజధర్మంగా భావించిన ఆదర్శ పాలకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని తెలిపారు.ధర్మాన్ని మనం కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుందన్నారు. దేశానికి శివాజీ చేసిన సేవలు మరవలేవన్నారు. దేశం, ధర్మం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రాజ్య పరిపాలనలో న్యాయం సమానత్వం మహిళల గౌరవం,సైనిక శక్తి ఈ సూత్రాలతో ఆయన నిర్మించిన స్వరాజ్యం భారత చరిత్రలో సువర్ణ అధ్యాయం అని వెంకటేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రాము యాదవ్,వాక్యం రఘు యాదవ్,రాజేష్ యాదవ్,కొంపల్లి జగదీష్,గుమ్మడి కుమార్,బాల్ రాజ్ యాదవ్,జి రాజు,ఈర్లపల్లి ప్రవీణ్,నరేష్ యాదవ్,కృష్ణ ముదిరాజ్,యోగి మహేష్ కురుమ వెంకటరమణ కురుమ,అశోక్ కుమార్ కురుమ కృష్ణ ముదిరాజ్,శేఖర్,ముందు చారి హంగాడ్ లోకేష్ శివాజీ మహారాజ్ అసోసియేషన్ కార్యనిర్వహణ సభ్యులు దయానంద్ సతీష్ జయరాం గణేష్ కేశవ్ గుణవంత్రావ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివాజీ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బెల్లంపల్లి వాకర్స్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం



**బెల్లంపల్లి,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** బెల్లంపల్లి పట్టణంలోని 33వ వార్డు నుండి రెండోసారి కౌన్సిలర్గా విజయం సాధించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలు ఉమాదేవి,పోలు శ్రీనివాస్లకు శుక్రవారం వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిన చొరవ,అభివృద్ధి కార్యక్రమాల అమలులో చేసిన కృషి ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని వాకర్స్ సభ్యులు పేర్కొన్నారు.33వ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని కొనియాడారు.భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సేవలు కొనసాగించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ అధిష్ఠానం పిలుపు మేరకు పనిచేస్తూ,పార్టీ బలోపేతనికి పాటుపడతా



**నాంపల్లి,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ను గాంధీ భవన్ లో జరిగిన ఓ కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లంగర్ హౌజ్ డివిజన్ యువజన నాయకుడు బోగి సాయికిరణ్ మర్యాదపూర్వంగా కలసి,శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా లంగర్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బోగి సాయికిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తూ, లంగర్ హౌజ్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడతానని పేర్కొన్నారు.ప్రభుత్వానికి పార్టీకి మధ్య సమన్వయమే ప్రధాన కర్తవ్యంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఉండి పార్టీని బలోపేతం చేస్తున్నారన్నారని కొనియాడారు.పార్టీలో మరింత ఉన్నత పదవులు అధిరోహించి పార్టీకి ప్రజలకు సేవలు అందించాలని కోరుకొంటున్నానని బోగి సాయికిరణ్ తెలిపారు.

## విద్యార్థులే ఉపాధ్యులైన వేళ

**స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు..**



**రామాయంపేట,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** రామాయంపేట మండలం అక్కన్నపేట ప్రాథమిక పాఠశాల యందు స్వపరిపాలన దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఒక రోజు పాటు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి తమ నాయకత్వ ప్రతిభను చాటుకున్నారు.పాఠశాల వాతావరణం ఒక్కరోజు పూర్తిగా మారిపోయింది.డీఈఓగా ఏ నితిన్,ఎంఈఓగా బి సాయి కృష్ణ, హెడ్మాస్టర్ గా ఎం భవిత, బాధ్యతలు చేపట్టి పాఠశాల నిర్వహణను పర్యవేక్షించారు. తరగతుల్లో పాఠాలు బోధిస్తూ తోటి విద్యార్థులను ఆకట్టుకున్నారు. బోధనలో వారు చూపిన నైపుణ్యం, ఆత్మవిశ్వాసం అందరినీ మెప్పించింది. విద్యార్థులు పాఠ్యాంశాలను సృజనాత్మకంగా వివరించడం తరగతిలో క్రమశిక్షణ పాటించేందుకు చేసిన ప్రయత్నాలు ప్రశంసనీయంగా నిలిచాయి.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు బాధ్యతాభావం,సమన్వయ నైపుణ్యాలు పెంపొందించాలనే లక్ష్యంతో పాఠశాల యాజమాన్యం ఈ వేడుకను నిర్వహించింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి,ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,సాయి చందర్ లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించేందుకు ప్రేరణనిస్తాయని వారు పేర్కొన్నారు.స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొనగా,"విద్యార్థులే ఉపాధ్యులైన వేళ" ఆ రోజు విద్యార్థుల ప్రతిభ వెలిగిపోయింది.

## యువకుడి మృతి అనుమానం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు



**వెల్దుర్తి,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** 24 సంవత్సరాల తమ కుమారుడు అనుమాన స్పదంగా మృతి చెందాడంటూ వెల్దుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన సంఘటన వెల్దుర్తి మండలంలోని ఆరెగూడెం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.వెల్దుర్తి ఎస్సై రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.వెల్దుర్తి మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన కుక్కల జోగయ్య కుమారుడు కుక్కల తిరుపతి(24) బుధవారం రాత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన అనంతరం మొబైల్ ఫోన్ చూస్తూ ఉండగా అర్ధరాత్రి సమయంలో స్టూల్ పై అపస్మారక స్థితిలో పడిపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా తిరుపతి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.తన కుమారుడి మరణంపై అనుమానం ఉన్న తిరుపతి తండ్రి కుక్కల జోగయ్య,వెల్దుర్తి పోలీస్ లకు ఫిర్యాదు చేశాడు.తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటనలతో మృతుని తల్లిదండ్రులు,కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి

**బీసీలకు రూ.20 వేల కోట్ల కేటాయింపే న్యాయం..**
**మెట్టు గంగారాం డిమాండ్..**



**రామాయంపేట,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** వచ్చే ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ బడ్జెట్లో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీల సంక్షేమానికి రూ.20 వేల కోట్లు కేటాయించి చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో భాగంగా మహాత్మా జ్యోతిబా పూలే పేరుతో చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని,కాంట్రాక్టుల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, బీసీ ఉపాధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.అయితే ఇప్పటివరకు ఆ హామీలు అమలు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్లో బీసీల సంక్షేమానికి రూ.9,200 కోట్లు,2025-26 బడ్జెట్లో రూ.11,405 కోట్లు కేటాయించినప్పటికీ వాస్తవంగా ప్రతి ఏడాది సుమారు రూ.300 కోట్లు మాత్రమే వినియోగించబడుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణలో సుమారు 60 శాతం జనాభా బీసీలే ఉన్నప్పటికీ,కేవలం మూడు శాతం నిధులు మాత్రమే కేటాయించడం,అందులోనూ ఒక్క శాతం కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధికి వినియోగించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.ప్రభుత్వం బీసీ సంఘాలతో చర్చించి,రానున్న బడ్జెట్లో కామారెడ్డి డిక్లరేషన్కు అనుగుణంగా రూ.20,000 కోట్లు కేటాయించి చట్టబద్ధమైన బీసీ కార్పొరేషన్ ద్వారా అమలు చేయాలని కోరారు.కేటాయించిన ప్రతి రూపాయి కూడా బీసీల అభివృద్ధికే ఖర్చు అయ్యేలా పారదర్శక వ్యవస్థ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.బడ్జెట్లో భారీ కేటాయింపులు చేస్తున్నట్లు ప్రకటించి,వాస్తవ ఖర్చుల్లో వెనుకబడటం సరికాదని,ఇప్పటికైనా బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మెట్టు గంగారాం ప్రభుత్వాన్ని కోరారు.

## ఎన్ హెచ్-765డీ విస్తరణకు వేగం

**రూ.19 కోట్లకు పైగా పరిహారం ఆమోదం..**
**33 ఎకరాలకు పరిహారం-రైతులు పత్రాలు సమర్పించాలి**



మెదక్ జిల్లా పరిధిలోని జాతీయ రహదారి ఎన్ హెచ్ 765డీ విస్తరణలో భాగంగా రామాయం పేట వద్ద చేపట్టిన భూసేకరణకు ప్రభుత్వం అవార్డు మంజూరు చేసింది.రూ.19.04 కోట్ల అవార్డు సాంక్షన్ ఎన్హెచ్765డి ప్రాజెక్టు పరిధిలో సుమారు 33 ఎకరాల భూమిని సేకరించగా, భూస్వాములకు చెల్లించేందుకు రూ.19,04,14, 853 మొత్తాన్ని అవార్డు రూపంలో ఆమోదించినట్లు తహసిల్దార్ రజని కుమారి తెలిపారు.ఈ పరిహారం పొందాల్సిన రైతులు, భూస్వాములు సంబంధిత పత్రాలను తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని ఆమె కోరారు.ముఖ్యంగా పట్టేదారు పాస్బుక్,ఆధార్ కార్డు,బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించాల్సిందిగా సూచించారు. అవసరమైన పత్రాలు సమర్పించిన వెంటనే చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు.బైపాస్,రహదారి విస్తరణతో పట్టణ ట్రాఫిక్ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం లభించనుందని,రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని అధికారులు పేర్కొన్నారు.ఓటర్లకు అప్రమత్తత సూచన,ఇదే సమయంలో ఓటర్ ఎలక్టోరల్ రోల్స్లో డెత్,డూప్లికేట్ నమోదులు గుర్తించినట్లు తహసిల్దార్ వెల్లడించారు.ఓటర్లు తమ పేరు ఓటర్ జాబితాలో సరిగా ఉందో లేదో బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) వద్ద తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు.ఒరిజినల్ ఓటర్ కార్డు ఏదో, డూప్లికేట్ ఏదో పరిశీలించి,అవసరమైతే బీఎల్ఓ వద్ద ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,సరైన నమోదు ద్వారా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని ఆమె కోరారు.అభివృద్ధి కార్యక్రమాల అమలు,ఎన్నికల జాబితాల శుద్ధి-రెండింటినీ సమాంతరంగా కొనసాగిస్తూ పారదర్శక పాలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

# రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాల జగిత్యాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇటిక్యాల లో శీతకాల ప్రత్యేక శిబిరం యోగ,శారీరక వ్యాయామం





**రాయికల్,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** వాలంటీర్లు శ్రమదానంలో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గంగాదేవి ఉద్యానవనలో శ్రమదానం చేశారు.ఈ ఉద్యానవనం గంగాదేవి కమిటీ సహకారంతో గ్రామ శివారులోని మామిడి తోట ఆవరణలో సుమారు 15 నుండి 18 ఏళ్ల సంవత్సరాల నుంచి ఉన్న చెట్లను వివిధ ప్రాంతాల్లో తొలగించగా వాటిని సేకరించి గ్రామంలోని ట్రాన్స్ లోకేషన్,గ్రామస్తుల సహకారంతో ఇటిక్యాల గ్రామస్తుడు అయినా సుంకుశాల సత్తయ్య ఉద్యానవనాన్ని ఏర్పాటు చేసి చెట్లకు ప్రాణం పోయడం జరిగింది.సత్తయ్య వాలంటీర్లను ఉద్దేశించి మొక్కలు నాటడం చెట్లను కాపాడుకోవడం అనేది ఏ ఒక్కరి బాధ్యత కాదు అది అందరి బాధ్యత అని చెప్పడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ,పీజీ కళాశాల కరీంనగర్, వృక్షశాస్త్ర అధ్యాపకుడైన డాక్టర్ పడాల తిరుపతి పాల్గొని వాలంటీర్లను ఉద్దేశించి మారిన కాలంలో రోడ్డు విస్తరణ చాలా కీలకమైనది.ఈ క్రమంలో భారీ వృక్షాలను తొలగించాల్సి వస్తుంది.వాటిని అలాగే పడేయకుండా మంచి శాస్త్రీయ పద్ధతిలో చెట్లకు ప్రాణం పోయడం గొప్ప విషయమని సత్తయ్యను ప్రశంసించడం జరిగింది. విద్యార్థులు తమ బాధ్యతగా చెట్లు పెట్టడం ఉన్న వాటిని కాపాడాలని అది తమ యొక్క బాధ్యత అని వాలెంటర్లను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరేటి శ్రీనివాస్ ఉప సర్పంచ్ సాయి రెడ్డి,విలేజ్ కమిటీ అధ్యక్షులు లింబాద్రి వార్డు సభ్యులు మాజీ ఎంపీపీ కాటిపెల్లి గంగారెడ్డి గ్రామ ప్రజలు ఎన్ఎస్ఎస్ పిఓలు ఎండి అప్సర్,జె రాకేష్, కళాశాల పిడి సాయిచంద్ వాలెంటరులు పాల్గొన్నారు.

## శ్రీ గురుపీఠంలో ప్రత్యేక పూజలు....



**శివంపేట,ఫిబ్రవరి 19 (సూర్య రేఖ) :** మెదక్ జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విస్తృతఖ్యాతి పొందిన శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలో వెలిసిన గురు పీఠంలో గురువారం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గురుపీఠం వ్యవస్థాపకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ..శ్రీ గురుపీఠం భక్తులకు ఆధ్యాత్మిక శాంతి ప్రసాదించే కేంద్రంగా నిరంతరం సేవలు అందిస్తుందని తెలిపారు. గురుపీఠం వ్యవస్థాపకులు పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుపీఠాన్ని మెదక్ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితోపాటు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్,శివంపేట మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామాయంపేటలో శివాజీకి ఘనంగా నివాళులు

**మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజుకు ఘనంగా సన్మానం..**



**రామాయంపేట,ఫిబ్రవరి19(సూర్యరేఖ):** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో గురువారం నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు చత్రపతి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.పట్టణంలోని పలు ప్రాంతాల్లో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రామాయంపేట మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజును నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. జయంతి ఉత్సవాల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ పోచమ్మల నవనీత గణేష్ తో పాటు పలువురు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు యువకులు పాల్గొన్నారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు దేశభక్తి,పరిపాలనా నైపుణ్యం నేటి తరానికి ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు.సమాజంలో స్వాభిమానం,స్వాతంత్ర్య భావాలు పెంపొందించడంలో శివాజీ పాత్ర చిరస్మరణీయమని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా గజవాడ లావణ్య మాట్లాడుతూ.. శివాజీ చూపిన స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పట్టణాభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం మున్సిపాలిటీ కృషి చేస్తోందని తెలిపారు. యువత శివాజీ ఆదర్శాలను ఆచరణలో పెట్టాలని సూచించారు.కార్యక్రమం ముగింపులో శివాజీ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సి లర్లు గజవాడ నాగరాజు,దేవుని రంజిత్,రవి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి,పార్టీ నాయకులు డాకి స్వామీ,చింతల యాదగిరి,ఎనీశెట్టి అశోక్ బొందుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ప్రొఫెసర్ బి విజయలక్ష్మి,కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ వేణుగోపాల చారి**






**ఉప్పల్,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** అల్లోపతికి ధీటుగా హోమియోపతి వైద్య విధానం మరింత అభివృద్ధి చెందేలా హోమియో వైద్యులు విద్యార్థులు కృషి చేయాలని చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.విజయలక్ష్మి పేర్కొన్నారు.రామంతాపూర్ ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాలలో 2019 అడ్మిషన్స్ పొంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలకు హోమియో వైద్య విద్యార్థులు ఉచిత ఆరోగ్య సేవలను అందించాలని ఆమె సూచించారు. హోమియో వైద్యం ప్రాచుర్యం రోజు రోజుకు పెరుగుతుందని పల్లెల నుండి పట్టణాలకు విస్తరిస్తోందన్నారు. పట్టబదులైనటువంటి విద్యార్థులు ప్రజల్లోకి పోయి మంచి సేవలు చేసి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు.అనంతరం గౌరవ అతిథి కేంద్ర మాజీ మంత్రి,పూర్వ విద్యార్థి డాక్టర్ వేణుగోపాల చారి మాట్లాడుతూ..తాను డిహెచ్ఎంఎస్ చదివినప్పటికీ ఇప్పటికీ చాలా వ్యత్యాసాలు ఉన్నాయన్నారు.హోమియోపతి వైద్యం అభివృద్ధి చెందుతుందని అభివృద్ధి రీసెర్చ్ యొక్క ఫలాలను ప్రజలకు అందే విధంగా విద్యార్థులు కృషి చేయాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ లింగరాజు మాట్లాడుతూ..విద్యార్థులకు ఏ విధమైనటువంటి మౌలిక సదుపాయాలను సమకూర్చారో వివరిస్తూ మౌలిక సదుపాయాలను సద్వినియోగపరుచుకుంటూ ఆ సమాజానికి మంచి సేవ చేయాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ కృష్ణమూర్తి,ప్రొఫెసర్ జి.శ్రీనివాసులు,ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ పార్థసారథి, అధ్యాపకులు, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ కు చెందిన మల్యాల బాలయ్యయాదవ్ ప్రమాదవసత్తు చెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బాలయ్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించారు.గురువారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమం లో రాయికల్ మాజీ ఎంపీటీసీ కో ఆప్షన్ నెంబర్ ముఖిద్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు...



**శివంపేట,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** శివంపేట మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్,బిజెపి పార్టీకి చెందిన నాయకులు అంతరం రాములు,ఆశమొల్ల రవి,బొల్లు శ్రీకాంత్,సుండు నర్సిములు,సుండు శ్రీరాములు,బీగాల సురేందర్ రెడ్డి,30 మంది కార్యకర్తలు నర్సపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆవుల రాజు రెడ్డి మాట్లాడుతూ..ప్రజా సంక్షేమంగా ముందుకు పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పడుతున్న పథకాల వల్ల ప్రజలకు ఉపయోగం జరుగుతుందని,భవిష్యత్తులో మరెన్నో పథకాలు ప్రజల సంక్షేమం కొరకు చేపడతారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ చెర్మన్ మాధవరెడ్డి పెద్ద గొట్టి ముక్ల సర్పంచ్ మోకాళ్ళ నవీన్,కొత్తపేట గ్రామానికి చెందిన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూపతిపూర్ నక్కల గుట్టలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



**రాయికల్,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామ నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిపించుటకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయినట్లు అర్చకులు వెంకట కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..20వ తేదీ శుక్రవారం నుండి 22వ తేదీ ఆదివారం వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని శనివారం రోజున సంతానం కాదలచిన దంపతులకు గరుడ ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.నిర్వాహకులు మాట్లాడుతూ. 22వ తేదీ ఆదివారం రోజున శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం,మహా అన్నదాన కార్యక్రమం రథోత్సవ కార్యక్రమం ఉంటాయని,ఈ కార్యక్రమాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకి పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరారు.

## చత్రపతి శివాజీ ఆదర్శాలు మనకు స్ఫూర్తినివ్వాలి..

**నవరత్న ఇండోరియా**



**నాంపల్లి,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** జాంబాగ్ డివిజన్ లో సుందర్ భాగ్ ప్రాంతంలో శివాజీ సేన అధ్యక్షులు నితిన్ నందకర్ నేతృత్వంలో చత్రపతి శివాజీ మహారాజ్ 398వ జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీ పరశురామ సేవా మండల్ సంస్థ వ్యవస్థాపక అధ్యకేసులు నవరత్న ఇండోరియా పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి అయన వీరత్వాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ధైర్యం న్యాయం స్వరాజ్యకాంక్ష ప్రతీకగా నిలిచినా ఛత్రపతి శివాజీ మహారాజ్ కి ఘన నివాళులు అర్పిస్తూ ఆయన ఆదర్శాలు మనకు స్ఫూర్తినివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో దినేష్ ఠాకుర్,రంజీత్ ఠాకూర్,మహేంద్ర,బాలాజీ,లోకేష్ ఇండోరియా,సౌరభ ఇండోరియా తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా భారీ ర్యాలీ....



**శివంపేట,ఫిబ్రవరి19(సూర్య రేఖ) :** శివంపేట మండల కేంద్రంలో శివాజీ జయంతి సందర్భంగా కొడకంచి శివప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొడకంచి శివప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ హిందూ ధర్మానికి ఒక ప్రతిక అని ఆయన మార్గంలో నడవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అరుణ్ ప్రదీప్ పవన్ కార్తీక్,నాగు రఘు,భాను,ప్రశాంత్,అనువర్ధన్,రవి,వంశీలతో పాటు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సైకాలజికల్ థ్రిల్లర్‌తో భయపెట్టేందుకు సిద్ధమైన అనుపమ పరమేశ్వరన్

సౌత్ ఇండియాలో స్టార్ ఇమేజ్ సొంతం చేసుకున్న అనుపమ పరమేశ్వరన్, ఇప్పుడు ఒక ఇంటెన్స్ సైకాలజికల్ థ్రిల్లర్ మూవీకి సైన్ చేశారు. ఎస్ కే గీ ఎంటర్టైన్మెంట్ , బెంచ్‌మార్క్ స్టోరీటెల్లర్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఆర్జే షాన్ దర్శకత్వం వహించనుండగా.. శివిన్ నారంగ్, ప్రేరణ అరోరా, కిరణ్ బల్లపల్లి నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. గతంలో అనుపమ, దర్శకుడు ఆర్జే షాన్ కాంబినేషన్‌లో వచ్చిన షార్ట్ ఫిల్మ్ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై సూపర్ హిట్ అయ్యింది. ఇప్పుడు అదే కాంబో బిగ్ స్క్రీన్‌పై రచ్చ చేసేందుకు సిద్ధమైంది. అనుపమ పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించిన మేకర్స్, సినిమా షూటింగ్‌ను మే నెలలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. త్వరలోనే ఈ మూవీ టైటిల్‌ను కూడా అనౌన్స్ చేయనున్నారు. 'కార్తికేయ 2', 'రాక్షసుడు' వంటి చిత్రాలతో థ్రిల్లర్ జానర్‌లో తనకంటూ ఒక ముద్ర వేసుకున్న అనుపమ, ఈ సినిమాతో మరోసారి ప్రేక్షకులను భయపెట్టిస్తూనే అలరించబోతోంది. నిర్మాత ప్రేరణ అరోరా గతంలో రుస్తుం, టాయిలెట్: ఏక్ ప్రేమ్ కథ, ప్యాడ్ మ్యాన్, పరి వంటి విజయవంతమైన చిత్రాలతో జాతీయ స్థాయి గుర్తింపు పొందారు. ఇక ఇప్పుడు అనుపతో మూవీ చేయబోతుండటంతో.. అందరిలో ఆసక్తి నెలకొంది. అనుపమ విషయానికి వస్తే.. ప్రేమమ్, కార్తికేయ 2, రాక్షసుడు వంటి హిట్ సినిమాలతో తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీ బిజీగా గడుపుతోంది.




# ఆ స్టార్ హీరో అంటే చాలా ఇష్టం

టాలీవుడ్ యువ నటుడు అశోక్ గల్లా ప్రధాన పాత్రలో రూపొందిన దేవకి నందన వాసుదేవా అనే చిత్రంతో మానస వారణాసి తెలుగు సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా పెద్ద స్థాయి విజయాన్ని సొంతం చేసుకోలేదు. దానితో ఈ బ్యూటీకి ఈ మూవీ ద్వారా పెద్దగా గుర్తింపు దక్కలేదు. ఈ సినిమా తర్వాత ఈమెకు కాస్త ఎక్కువగానే గ్యాప్ వచ్చింది. తాజాగా ఈమె సంతోష్ శోభన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన కపుల్ ఫ్రెండ్లీ చిత్రంలో హీరోయిన్గా నటించింది. తాజాగా విడుదల అయిన ఈ సినిమాకు మంచి టాక్ రావడం జరిగింది. ఈ చిత్రంలో ఈమె తన నటనతో ప్రేక్షకులను బాగా ఆకట్టుకోవడం వల్ల ఒక్కసారిగా మానసకి టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం కపుల్ ఫ్రెండ్లీకి మంచి ప్రేక్షకాదరణ దక్కుతుండడంతో ఈ ముద్దుగుమ్మ ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్లను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ వస్తుంది. తాజాగా ఈమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో ఈమెకు తెలుగు సినిమా పరిశ్రమలో ఏ నటులు అంటే ఇష్టం? ఎవరితో సినిమా చేయాలని ఉంది అనే విషయాలను తెలియజేసింది. తాజాగా మానస వారణాసి మాట్లాడుతూ... నేను చిన్న వయసు నుండి టాలీవుడ్ స్టార్ హీరోలు అయినటువంటి మహేష్ బాబు, నాగార్జున, వెంకటేష్ సినిమాలు చూస్తూ పెరిగాను. వారి నటన చాలా ఇష్టం. వారిపై నాకు ఎంతో గౌరవం ఉంది. ఇక నాకు మహేష్ బాబు గారు అంటే చాలా చాలా ఇష్టం. ఆయనతో కలిసి నటించే అవకాశం వస్తే బాగుంటుందని అనుకుంటున్నట్లు ఈమె తాజాగా చెప్పుకొచ్చింది.

## నటుడిని కాబట్టే బతికిపోయాను

టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి హీరోగా, విలన్‌గా నటించి ఎంతోమంది ప్రశంసలు పొందారు. బాహుబలి చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పోందారు. 'బాహుబలి 2' ఘనవిజయం తర్వాత రానా కెరీర్ పీక్స్‌లో ఉన్న సమయంలోనే ఆయన అనారోగ్యం బారిన పడ్డారు. తాజాగా, రానా తన ఆ చేదు అనుభవాలను ఓ పాడ్‌కాస్ట్‌లో వెల్లడించారు. అమెరికాలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకుని ప్రాణాలతో తిరిగి రావడం ఒక ఎత్తైతే, ఆ తర్వాత శారీరకంగా వచ్చిన మార్పులను అంగీకరించడం మరో ఎత్తని చెప్పుకొచ్చారు. ఒకప్పుడు కండలు తిరిగిన భల్లాలదేవుడిగా కనిపించిన తాను, చికిత్స తర్వాత నీరసించిపోయి గుర్తుపట్టలేనంతగా మారిపోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో తన రూపం మారిపోవడంతో, అప్పటికే సంతకం చేసిన భారీ సినిమాల అడ్వాన్స్‌లను వెనక్కి ఇచ్చేసినట్లు రానా వెల్లడించారు. అసలు తనను తానే గుర్తుపట్టలేని స్థితికి చేరుకున్నట్లు తెలుపుతూ.. "ఆ సమయంలో నేను కేవలం బతికి బయటపడాలనే ఆలోచనతోనే ఉన్నాను. కానీ ఏడాది తర్వాత అద్దంలో చూసుకుంటే నా పాత రూపం కనిపించలేదు. ఒక భారీ రెజ్లర్ కథతో సహా మరికొన్ని పెద్ద సినిమాలు చేయాల్సి ఉంది. కానీ అద్దంలో కనిపిస్తున్న వ్యక్తి ఏమాత్రం ఆ పాత్రలకు సరిపోయేలా లేదు. అందుకే నేను 'హాట్ గాయ్' ఇమేజ్ కోల్పోయానని భావించి, ఆ నిర్మాతలకు డబ్బులు తిరిగి ఇచ్చేశాను" అని రానా తెలిపారు.



## చీరకట్టులో ఆండ్రియా అందాల చిరుజల్లు

మోస్ట్ బ్యూటిఫుల్ సింగర్ మరియు నటి అయిన ఆండ్రియా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమె ఎక్కువ తమిళ సినిమాల్లో నటించింది. ఆండ్రియా తెలుగులో తక్కువ సినిమాల్లో నటించినప్పటికీ వాటి ద్వారా మంచి గుర్తింపును సంపాదించుకుంది. ఇప్పటివరకు ఈ బ్యూటీ చాలా సాంగ్స్ పాడింది, స్టేజ్ షోలు కూడా చేసింది. ఈ సింగర్ చాలా సినిమాల్లో తన అందాలతో ప్రేక్షకులను కట్టిపడేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ వస్తుంది. ఎప్పటికప్పుడు తనకు సంబంధించిన అనేక విషయాలను తన అభిమానులతో పంచుకుంటుంది. దాంతో ఈమెకు సోషల్ మీడియా అకౌంట్లో పెద్ద ఎత్తున ఫాలోవర్స్ ఉన్నారు. వీలు చిక్కినప్పుడల్లా ఈ చిన్నది తనకు సంబంధించిన హాట్ లుక్ లో ఉన్న ఫోటోలను కూడా పోస్ట్ చేస్తూ వస్తుంది. అందులో చాలా వరకు వైరల్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. తాజాగా ఆండ్రియా ఒక ఫోటోషూట్ ను నిర్వహించింది. అందులో ఈమె బ్లూ కలర్ లో ఉన్న శారీని కట్టుకొని అందుకు తగిన బ్లౌజ్ను ధరించి తన ఫ్రంట్ అండ్ బ్యాక్ అందాలు ప్రదర్శితమయ్యేలా స్టిల్స్ ఇచ్చింది. ఈ ఫోటోలలో ఈమె తన అందమైన లుక్స్ తో చీరకట్టుతో యువతను ఆకట్టుకునే విధంగా ఉంది. దాంతో ఈ హాట్ బ్యూటీకి సంబంధించిన చీరకట్టులో ఉన్న ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.



# సత్యదేవ్- ఫరియా కాంబో ఫిక్స్.



హీరో సత్యదేవ్ తన కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్ట్ ఆయన 15వ ప్రాజెక్ట్‌గా రాబోతుండగా.. వర్కింగ్ టైటిల్‌తో త్రిశూల్ విజినరీ స్టూడియోస్ బ్యానర్ పై బి.నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. కంప్లీట్ ఎంటర్‌టైనింగ్ స్క్రిప్ట్‌తో దర్శకుడు లక్ష్మినారాయణ పుట్టంచెట్టి తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా నాయికగా నటిస్తోంది. తాజాగా, హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఈ మూవీ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరై హీరో హీరోయిన్లపై క్లాప్ ఇచ్చారు. యంగ్ ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. లక్ష్మినారాయణ ఫస్ట్ షాట్‌కు డైరెక్షన్ చేశారు. ఈ సందర్భంగా అతిథిగా వచ్చిన ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ.. నా స్నేహితుడు ప్రొడ్యూసర్ నరేంద్ర మరో మంచి చిత్రాన్ని చేస్తున్నారు. హీరో సత్యదేవ్ గారు ఒక ఔట్ అండ్ ఔట్ ఎంటర్ టైనర్ లో నటిస్తున్నారు. ఈ సినిమా ఆయనకు బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అవుతుంది. ఈ సినిమా సాధించబోయే విజయం గురించి తర్వాత మళ్లీ మాట్లాడుతాను. డైరెక్టర్ లక్ష్మినారాయణకు కూడా ఈ సినిమా మంచి పేరు తీసుకొస్తుంది. ఈ టీమ్ అందరికీ కంగ్రాట్స్ చెబుతున్నా. అన్నారు. డైరెక్టర్ లక్ష్మి నారాయణ పుట్టంచెట్టి మాట్లాడుతూ.. మా సినిమా జానర్ ఏంటి అని అందరూ అడుగుతున్నారు. అందరి పెదాలపై నవ్వుల పూయించే చిత్రమిది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్తున్నాం. రామ్ మిరియాల అన్న మా సినిమాకు మంచి మ్యూజిక్ చేస్తున్నారు. ఫస్ట్ టైమ్ ఒక కంప్లీట్ మూవీకి ఆయన సంగీతాన్ని అందిస్తున్నారు. సత్యదేవ్ గారి కెరీర్ లో ఇదొక పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నా. మాకు సపోర్ట్ చేసేందుకు ఇక్కడికి వచ్చిన అతిథులకు, మీడియా మిత్రులకు థ్యాంక్స్ చెప్పారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,